# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త



బుధవారం 26, జూన్ 2024 16 పేజీలు


## చిన్నారుల పోషణపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్ జితేష్ వి పాటిల్



11వ పేజీలో...



## ఆన్‌లైన్ సర్క్యులేషన్ స్కీమ్ పేరిట మోసం

16వ పేజీలో...

- రూ.100కోట్లు డిపాజిట్‌లు సేకరించినట్లు ప్రచారం
- లబోదిబోమంటున్న బాధితులు
- ఆన్‌లైన్ మోసాలకు పాల్పడున్న వ్యక్తి పై కేసు నమోదు

నేలకొండపల్లి, జూన్ 25 ప్రభాతవార్తః

ఆన్‌లైన్ మనీ సర్క్యూలేషన్ స్కీమ్ పేరిట రూ.100కోట్లకు మోసాలకు పాల్పడిన ఘరానా మోసగాడి ఉదంతం వెలుగులోకి వచ్చింది. అసలుకు రెట్టింపు లబ్ది చేకూరుతుందనే ప్రచారంతో అత్యాశకు గురై మోసపోయిన బాధితులు ఆవేదన చెందుతున్నారు. ఆమాయకులను నమ్మించి ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న మంగాపురంతండాకు చెందిన వీరన్న అనే వ్యక్తి పై నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.



## మీరెందుకు భుజాలు తడుముకుంటున్నారు

- ఆయిల్‌ఫెడ్‌లో అక్రమం జరిగిందని చెప్పలేదే
- కొత్త మిషనరీల పనితీరు ఎలా ఉందని ప్రశ్నించాం
- ఆమాత్రానికే ఇంత కంగారెందుకు
- మీ ఉరుకులు పరుగులు అనుమానాలు పెంచుతున్నది
- విషయాలు బయటికి ఎలా పొక్కాయంటూ పోస్ట్‌మార్టం
- అంటే లోపల ఏదో జరిగిందనే కదా
- రాజకోట రహస్యాలు దాచడానికి ఇది ప్రైవేట్ సెక్టార్ కాదు
- రైతు కోసం పనిచేయాల్సిన వ్యవస్థలు నిలబడి నిగ్గుతేల్చాలి

అశ్వారావుపేట-ప్రభాతవార్త

తెలంగాణా ఆయిల్‌ఫెడ్‌లో అసంబద్ధ పోకడలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉండటం బాధాకరం. సమస్య ఒకటైతే దాని పరిష్కారంవైపు ఆలోచించకుండా.,మరింత పెద్దది చేసి, కెలికి కెలికి కోతిపుండు బ్రహ్మారాక్షసి లా మార్చి వివాదాన్ని పెంచుకునే అలవాట్లు మాత్రం పోవడం లేదు. అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో 2023-2024 ఆర్థిక సంవత్సరాలకు గాను రూ.62 కోట్లు ఖర్చుచేసి, కొత్తగా అమర్చిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానపు మిషనరీ ఎరెక్షన్ పూర్తయింది కదా.,మరి ఆ పరికరాలు మనకు ఆశించిన ప్రయోజనాలను అందిస్తున్నాయా ? ఓఈఆర్‌లు పెరిగాయా ? తరిగాయా ? "ఎఫ్‌ఎఫ్‌ఎ" శాతమెంత కనిపిస్తున్నది ? అనే సందేహాలకు సమాధానాలు మాత్రమే మంగళవారం నాటి ప్రభాత వార్త కథనంలో కోరడమైనది.

8వ పేజీలో...

## గిరిజనులకు మెరుగైన సేవలందిస్తా

- -అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి
- -ఐటిడిఏ నూతన పీవో బీ.రాహూల్
- -మంగళవారం బాధ్యతలు స్వీకరణ

భద్రాచలం, ప్రభాతవార్త :

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం ప్రాజెక్టు అధికారిగా బీ.రాహూల్ బాధ్యతలు మంగళవారం స్వీకరించారు. సాయంత్రం పీవో ఛాంబర్‌లో ఐటిడిఏ పీవోగా బాధ్యతలు తీసుకున్న అనంతరం అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



9వ పేజీలో...

## నూతన కమిషనర్‌గా అభిషేక్ ఆగస్త్య బాధ్యతలు స్వీకరణ

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, ప్రభాతవార్త



9వ పేజీలో...



16వ పేజీలో...

## రామయ్య సేవలో ప్రముఖులు

# సర్వీస్ రోడ్డు నిర్మించాలంటూ రైతుల ఆందోళన

-అస్తవ్యస్తంగా రోడ్డు నిర్మాణంతో రైతులకు ఇబ్బందులు

కోదాడ (ప్రభాతవార్త):

కోదాడ నుంచి ఖమ్మం వరకు నిర్మిస్తున్న నాలుగు వరుసల రహదారిలో కోదాడ పరిధిలోని దుర్గాపురం క్రాస్ రోడ్డు వద్ద నిర్మిస్తున్న రింగ్ రోడ్డు వద్ద తమ వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు సర్వీస్ రోడ్డు నిర్మించాలంటూ పలువురు రైతులు మంగళవారం గుత్తేదారు వద్ద ఆందోళన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. రింగ్ రోడ్డు చుట్టూ సర్వీస్ రోడ్డు లేకపోవడంతో సుమారు రెండు న్నర కిలోమీటర్లు చుట్టు తిరిగి తమ వ్యవసాయ పొలాలకు వెళ్లవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గతంలో వ్యవసాయ కనెక్షన్‌లకు విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లు ఉండేవని, రోడ్డు విస్తరణలో వాటన్నింటినీ తొలగించి మరలా కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించకుండా సదరు గుత్తేదారు రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఎన్ఎస్పి కెనాల్‌పై కల్వర్టు నిర్మించకుండా అస్తవ్యస్తంగా రోడ్డు నిర్మాణం చేపట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



తక్షణమే నేషనల్ హైవే, ఇరిగేషన్, విద్యుత్ అధికారులు, గుత్తేదారులు కల్పించు కొని సర్వే చేసి రైతులకు న్యాయం చేసి సమస్యలను పరిష్క రించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో రైతులు తూములూరి సీతారామరాజు, భూలోకరావు, వనపర్తి నరసయ్య, తిరపయ్య, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, వీరబాబు, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యను సత్కరించిన కొత్వాల

పాల్వంచ టౌన్, జూన్ 25 - (ప్రభాతవార్త):

ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యను డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు సత్కరించారు. మంగళవారం పాత పాల్వంచలో కొత్వాల స్వగృహానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యేను ఆయన శాలువతో సన్మానించి ఆత్మీయంగా పలకరించారు.

# అందని పాఠ్యపుస్తకాలు

నడిగూడెం,జూన్25, (ప్రభాతవార్త :

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అందజేసే పాఠ్యపుస్తకాలు నేటికి అందలేదు. జూన్ 1వ తేదీన కళాశాలలు ప్రారంభం అయ్యాయి. ఒకవైపు ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు జరుగుతున్నాయి. మరోవైపు ద్వితీయ సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యాయి. విద్యాసంవత్సరం ప్రారంభించి 25 రోజులు అయినా నేటికి రెగ్యులర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందకపోవడంతో ఇబ్బందులు పడు తున్నారు. వృత్తివిద్యా కోర్సులకు సంబంధించి పాఠ్యపుస్తకాలు వచ్చినప్పటికి రెగ్యులర్ విద్యార్థుల పాఠ్యపుస్తకాలు మాత్రం నేటికి అంద జేయలేదు. జిల్లాలో 7 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ప్రథమ సంవత్సరంలో విద్యార్థులను చేర్పించే పనిలో లెక్చరర్లు ఉన్నారు. పాఠ్యపుస్తకాలు రాకపోవడంతో చేరిన విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. పలు చోట్ల తెలుగు మీడియం పుస్తకాలు రాక, ఇంగ్లీష్ మీడియం పుస్తకాలు రాలేదు. కళాశాలలు ప్రారంభం నాటికి పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చిన ప్రభుత్వం అమలులో విఫలం అయిందని పలు విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్ష ఫలితాలు కూడా త్వరలో ప్రకటించనున్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులు తిరిగి జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో చేరనున్నారు. ఈ లోపే పాఠ్యపుస్తకాలను అందుబాటులో ఉంచి విద్యార్థులకు అందజేయాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

## దుమ్ముగూడెం మండలంలో ఎమ్మెల్యే డా.తెల్లం విస్తృత పర్యటన

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :





దుమ్ముగూడెం మండలంలో భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా మండల స్థాయి సమీక్షా సమావేశానికి హాజరయ్యారు. మండలంలో చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి సమీక్షించారు. అదేవిధంగా లక్ష్మీనగరంలోని ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. అనంతరం దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. నిరుపేద కుటుంబాలు పిల్లల పెళ్లి చేసిన అనంతరం తన కుటుంబ అప్పుల భారం కాకూడదనే ఉద్దేశ్యంతో కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రారంభించారని, మారుమూల ప్రాంత ప్రజలు కూడా భరోసా కల్పిస్తుందని తెలిపారు. తదానంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థులు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, పుస్తకాలు, దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. అదేవిధంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాటుసారా, నల్లబెల్లం, గంజాయి నిర్మూలనపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసులక్ష్మి, దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, సీఐ అశోక్, స్థానిక మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

## అన్నదానానికి దాతలు సహకరించాలి

కోదాడ (ప్రభాతవార్త):

పట్టణంలోని శ్రీమద్విరాటన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవా లయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి దేవాయలంలో భక్తులకు ప్రతి మంగళవారం అన్నదానం నిర్వహిస్తున్నామని, అన్నదానానికి దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు కోరారు. మంగళవారం స్వామివారికి ఆలయంలో తెల్లవారు జాము నుండే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నెలవారి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయంలో జరుగుతున్న అన్నదాన



కార్యక్రమానికి పట్టణ ప్రజలు పరిసర గ్రామాలకు ప్రజలు భారీ విరాళాలను అందించి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య, ఆలయ సెక్రటరీ కోట తిరుపతయ్య, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



**మునగాల ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని జీహెచ్ఎం తేజోరామ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కలకోవ జడ్పీ ఉన్నత పాఠశాలలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటే మొక్కలు నాటాలన్నారు. కాలుష్య నియంత్రణతోపాటు వర్షాలు సమృద్ధిగా పడతాయి. మొక్కల పెంపకం ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, వీరబాబు, మాడుగుల సత్యనారాయణ, నరసింహారావు, వెంకటేశ్వర్లు, నాగమణి, ఎం.సైదులు, సునిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## దాతలు అందించిన సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి

అనంతగిరి (ప్రభాతవార్త):

విద్యార్థులు దాతలు అందించిన సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని అనంతగిరి మండలం గొండ్రియాల ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం నందిపాటి సుధాకర్ అన్నారు. మంగళవారం పాఠశాలలో దాత అందే వసుంధర తన తండ్రి శ్రీనివాస్ జ్ఞాపకార్థం సుమారు రూ.5వేలు విలువ చేసే రాత పుస్తకాలు విరాళంగా అందజేసిన సందర్భంగా దాతను అభినందిస్తూ మాట్లాడారు. దాతల సహకారంతో విద్యాభివృద్ధి జరుగుతుందన్నారు. విద్యార్థులు బాల్యం నుంచే ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హమీద్, మల్లి కార్జున్ రావు, ఆర్.శ్రీనివాసరావు, రమా, ఐఈఆర్టీ ఓంకారం, విద్యార్థులు ఉన్నారు.



## కాజ్వే మరమ్మతులు చేపట్టాలి

నడిగూడెం,జూన్25, (ప్రభాతవార్త :

మండలంలోని రత్నవరం గ్రామ చెరువు అలుగుపై నిర్మించిన కాజ్వే దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో మరమ్మతులు జరిపించాలని ప్రజలు కోరుతున్నారు. వర్షాకాలం కావడంతో పలు చోట్ల కాజ్వేపై గుంతలు పడ్డాయి. దీంతో భారీ వాహనాలు ప్రయాణించే పరిస్థితి లేదు. నిత్యం కాజ్వేపై ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. కాజ్వే దెబ్బతి నడంతో ప్రయాణం ఇబ్బందిగా మారింది. వేసవి కాలంలో కాజ్వే మర మ్మతులు చేపట్టాలని పలు సార్లు అధికారులకు విన్నవించినప్పటికి ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. భారీ వాహనాలు ప్రస్తు తం వెళ్ళలేకపోతున్నాయి. పలు సందర్భాల్లో వాహనాలు కాజ్వేపై దిగబడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. తాత్కాలిక మరమ్మతులు జరిపించి మామూలు వాహనాలు వెళ్ళేలా చర్యలు తీసుకుంటున్నారు.

# వచ్చేనెల 1 నుంచి దేశవ్యాప్తంగా నూతన చట్టాలు అమలు

- జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందికి దశల వారీగా ముగిసిన శిక్షణా తరగతులు
- ప్రతీ ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టాల గురించి పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి
- ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:

పట్టణంలోని సింగరేణి మహిళా డిగ్రీ కాలేజీలో నూతన చట్టాల గురించి ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్‌రాజు మాట్లాడుతూ... జూలై ఒకటో తేదీ నుంచి అమలులోకి రానున్న నూతన చట్టాల పట్ల ప్రతీ ఒక్క పోలీసు అధికారి, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో ప్రతీ సబ్ డివిజన్లలోని అధికారులు, సిబ్బందికి ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు






చేయడం జరిగిందని అన్నారు. జూలై 1వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు అనుగుణంగా కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగిల్సి ఉంటుందని అన్నారు. కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం 2023 పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వహించగలమని, కొత్త చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన రావాలంటే ప్రతీ ఒక్కరిలో నేర్చుకోవాలనే తపన ఉన్నప్పుడే సాధ్యం అవుతుందని అన్నారు. కొత్త చట్టాల అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు. అప్పుడే బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆయా సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చన్నారు. అరెస్టు, వాంగ్మూలం నమోదులో పాటించాల్సిన జాగ్రత్తలు పాటిస్తూ నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించాల్సిన తీరు, తదితర అంశాలపై కొత్త చట్టాలలో మార్పుల గురించి వివరించారు. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొందని, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాలను రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విదివిధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, నవరజాలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు, సిబ్బంది ప్రతీ ఒక్కరూ కొత్తనత చట్టాలను నేర్చుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ నూతన చట్టాలపై పోలీసు అధికారులకు, సిబ్బందికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడంలో సమన్వయ అధికారిగా వ్యవహరించిన డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, కొత్తగూడెం సబ్ డివిజన్‌లోని పోలీసు అధికారులు, సిబ్బందికి శిక్షణకు సంబంధించి అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసిన కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్‌ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ తరగతుల ద్వారా శిక్షణను అందించిన సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రాణాప్రతాప్‌లను ఎస్పీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, శివప్రసాద్, ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, శివప్రసాద్, ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల పనితీరుపై డిఈవో ఆకస్మిక తనిఖీ

బయ్యారం,జూన్25,ప్రభాతవార్త

మండలకేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సిబ్బంది పనితీరుపై జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. బయ్యారంలోని బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలు, వెంకట్రాంపురం ఉన్నత పాఠశాలను సందర్శించి 1నుండి 10వ తరగతి వరకు తెలుగు మీడియం పాఠ్యపుస్తకాలలోని ముందుమాట, విద్యార్థుల నూతన ప్రవేశం, పిల్లల వివరాలు, అడ్మిషన్ ఫామ్, బుక్స్, యూనిఫామ్, పాఠశాల శుభ్రత, సిబ్బంది హాజరు, పాఠశాలలో పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ చంద్రశేఖర్ ఆజాద్, డిఎంఎల్‌టి రమేష్, మండల రిసోర్స్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ ఇంటింటి నల్లా సర్వే త్వరగా పూర్తి చేయాలి

దుగ్గొండి, జూన్ 25, ప్రభాతవార్త

గ్రామాల్లో మిషన్‌భగీరథ ఇంటింటి నల్లా సర్వే త్వరగా పూర్తి చేయాలని ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటికి ఇంకుడు గుంతలు సామాజిక ముడికి గుంతలు చేయాలన్నారు. కేంద్ర సామాజిక తనిఖీ బృందం గ్రామాలకు వస్తారన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం పనుల మస్టర్లను సరిచేసుకోవాలన్నారు. గ్రామాల్లో ఇంటి నల్లా పన్నులు వంద శాతం అయ్యేలా చేయాలన్నారు. ఈ వర్షాకాలంలో ప్రతి రైతుకు మొక్కలను ఇచ్చే విధంగా చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులపై సిబ్బంది



దృష్టిపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపివో శ్రీనివాస్, ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, పులి రఘుపతిగౌడ్, కొండాయిల్‌రెడ్డి, పంచగిరి శివకుమార్, సంతోష్, సతీష్‌కుమార్, అశోక్, శ్రీనివాస్, కోల కవిత, వాణి, స్రవంతి, సునిత, ఎస్‌కే. యాస్మిన్, ప్రవీణ్‌కుమార్, దిలీప్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## క్రీడా పాఠశాలలకు విద్యార్థుల ఎంపిక

కురవి,జూన్25,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో 4వ తరగతి విద్యార్థుల ప్రవేశానికి మంగళవారం కురవి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పోటీలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి వాహిద్ తెలిపారు. ఈ పోటీల్లో 30మంది విద్యార్థులు పాల్గొనగా అందులో చెగువేరా, అమృత, మంజుల, మేఘమాల, కార్తిక్, అశ్విత్, గాంధర్విక ఈ ఎడుగురు జిల్లాస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 29న జిల్లాలో జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు వీరభద్రం, ప్రేమ్‌కుమార్, కాశినాథ్, కమల్‌కిషోర్, సునిల్, జ్యోతి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ సామాజిక చైతన్య తరగతులు

మహబూబాబాద్,జూన్25,ప్రభాతవార్త



రాజ్యాంగ రక్షణ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం దళితుల హక్కుల సాధన కోసం జూలై 21,22తేదీలలో కెవిపిఎస్ మహబూబాబాద్ జిల్లాస్థాయి సామాజిక చైతన్య శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మతోన్మాద బిజెపి 10ఏళ్ల పాలన దళితుల పాలిట శాపంగా మారిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా విక్రయిస్తున్నారని విమర్శించారు. కెవిపిఎస్ జిల్లాస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మందుల మహేందర్, ప్రశాంత్, నాగరాజు, మల్లేష్, ఎల్లయ్య, వెంకన్న, వెంకట్రాములు, ప్రసాద్, ఖాదర్‌బాబా, జాని తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు



మహబూబాబాద్,జూన్25,ప్రభాతవార్త

జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మంగళవారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహిం చారు. మహబూబాబాద్ రూరల్ పోలీస్‌లు ఈ మేరకు మండలంలోని చంద్రుతండా, సికింద్రబాద్‌తండాలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి 5లీటర్ల గుడుంబా, 500లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రమేష్‌కు ఆస్ట్రో ఎక్స్‌లెన్స్ అవార్డు ప్రధానం

దుగ్గొండి, జూన్ 25, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన పాండవుల రమేష్‌కు వాస్తు, జ్యోతిష్య పండితులకు ప్రఖ్యాత ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్స్‌లెన్స్ అవార్డును ప్రధానం చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ వేద జ్యోతిష్య సమ్మేళనంలో రమేష్‌కు పురస్కారాన్ని అందుకున్నారు. ఇంటర్నేషనల్ వేదిక ఆస్ట్రాలజీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో జరిగిన వేద జ్యోతిష్య సమ్మేళనంలో రమేష్‌కు ఇంటర్నేషనల్ వేదిక ఆస్ట్రాలజీ ఫెడరేషన్ లైఫ్ టైమ్ మెంబర్‌షిప్‌ను అందించారన్నారు.




## ఏఎస్ఆర్ కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :




భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏఎస్ఆర్ కాలనీ, అయ్యప్ప కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై పిట్టల లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో కాలనీ వాసులు మంగళవారం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావును మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రంను అందజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, చాట్ల రవి, గాడి విజయ్, పుల్లగిరి నాగేంద్ర, కాలనీవాసులు రమణ, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సీనియర్ నేతకు సన్మానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు భద్రాచలం పట్టణానికి చెందిన మారేమండ్ల సుబ్బారావును ఆ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు, ఖమ్మం జిల్లా ప్రభారి బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగారెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ .. మండల శాఖ ఆధ్వర్యంలో 1975 జూన్ 25న జరిగిన అత్యవసర సమయంలో ఇందిరాగాంధీ ప్రభుత్వ హాయంలో బీజేపీ సీనియర్ నాయకుడు మారేమండ్ల సుబ్బారావును చర్ల ప్రాంతంలో అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్లో 18 నెలలు ఉంచడం జరిగిందని, వీరితో పాటు ప్రస్తుత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును ఒకే గదిలో ఉంచి పోలీసులు అనేక ఇబ్బందులు పెట్టారని, ఈ తరుణంలో జూన్ 25ను బ్లాక్ డేగా స్మరించుకుంటూ సుబ్బారావును చేసిన సేవల సందర్భంగా సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మారావు, రాష్ట్ర కిసాన్‌మోర్చా అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, బాలునాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పసుమర్తి సతీష్, భద్రాచలం సీనియర్ నాయకులు నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేశ్వర్లు, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, జిల్లా కార్యదర్శి అన్నం హరీష్, బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు సాయి, పీ.సీ.కేశవ్, తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో ఎంపీ బలరాంనాయక్‌ను కలిసిన విజయ్‌గాంధీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన బలరాంనాయక్ ప్రమాణస్వీకారోత్సవం గురువారం ఢిల్లీలోని పార్లమెంట్‌లో జరుగనున్న తరుణంలో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బట్టా విజయ్‌గాంధీ ఢిల్లీ వెళ్ళి బలరాంనాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీని కలిసిన వారిలో భజన సతీష్‌కుమార్ ఉన్నారు.

## చిన్నారిపై అత్యాచారం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

మూడు సంవత్సరాల పసిబిడ్డపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించి, పసిబిడ్డకు మెరుగైన వైద్యం చేయించాలని ప్రగతి శీల మహిళా సంఘం (పీవోడబ్ల్యు) జిల్లా కార్యదర్శి కెచ్చెల కల్పన డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథ కార్యాలయం వద్ద పీవోడబ్ల్యు జిల్లా కమిటీ సమావేశం వై.సావిత్రి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కెచ్చెల కల్పన మాట్లాడుతూ .. బూర్గంపహాడ్ మండలం సారపాక గాంధీనగర్‌కు కూలిపనికి వచ్చిన కుండల్ రాము అనే వ్యక్తి పసిపాపపై అత్యాచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మద్యం, గుట్కా, గంజాయి మత్తులో 3 నెలల పాప నుంచి వృద్ధురాలు వరకు అత్యాచారాలు, లైంగిక వేధింపులు, హత్యలకు దుండగులు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఎన్ని చట్టాలు ఉన్నా అవి కాగితాలకే పరిమితం అవుతున్నాయని, మద్యం, గంజాయిని తక్షణమే అరికట్టాలని, అప్పుడే చట్టాలకు విలువ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సరోజిని, టీ.దుర్గ, కే.లక్ష్మీ, ముత్తక్క, సరిత, కుమారి, శారద, భవాని, మహేశ్వరి, గంగ, కే.భూలక్ష్మి, కోటేశ్వరమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సమస్యలను పరిష్కరించాలి

### -ఎమ్మెల్యేను కోరిన అచ్యుతాపురం గ్రామస్తులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని అచ్యుతాపురం గ్రామంలో గల రోడ్డు సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగే మండల స్థాయి సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యేను దుమ్ముగూడెం మండల వాసులు మర్యాదపూర్వకంగా కలిసి సమస్య వివరించగా .. సమావేశం అనంతరం సంఘటన స్థలాన్ని ఎమ్మెల్యే పర్యవేక్షించారు. సంబంధిత అధికారులను చరవాణి ద్వారా సంప్రదించి రోడ్డు నిర్మాణానికి త్వరగా పనులు ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ చంద్రశేఖర్, సీఐ అశోక్, మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్లగూడెం పోస్టల్ బ్రాంచ్ మాస్టర్ పదవి విరమణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం పోస్టల్ బ్రాంచ్ పోస్టుమాస్టర్‌గా పనిచేస్తున్న కొండపాక రాజేశ్వరచారి సోమవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా మంగళవారం దుమ్ముగూడెం సబ్ పోస్టాఫీసు నందు సబ్‌పోస్టుమాస్టర్ ఎన్.ప్రసాదరెడ్డి అధ్యక్షతన పదవి విరమణ సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భద్రాచలం పోస్టల్ నార్త్ సబ్ డివిజన్ ఏఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ .. పోస్టల్ శాఖలో ఆర్లగూడెం బ్రాంచ్ పోస్టు మాస్టర్‌గా 44 సంవత్సరాలు పనిచేసిన రాజేశ్వర చారి సేవలను కొనియాడారు. అనంతరం రాజేశ్వరచారి, హేమలత దంపతులను శాలువాతో సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీ.ఎస్.పూర్ణదుర్గ, మెయిల్ వర్సెస్ దుర్గాప్రసాద్, ఆనంద్ గోపాల్, తోటి ఉద్యోగస్తులు కోటిరెడ్డి, సాగర్, శివ, సురేష్, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు రూ.600ల కూలీ చెల్లించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి రోజు వారీ కూలీ రూ.600లు చెల్లించాలని అఖిల భారత ప్రగతిశీల కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి దాసరి సాయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ .. 50 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కార్మికులకు ఐడీ కార్డులు ఇచ్చి రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని, కార్మికుల కుటుంబాలకు నాణ్యమైన విద్య,వైద్యంఅ దించాలని కోరారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు జరపాలని, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుంద కన్నయ్య, రామ్‌చిట్టి వెంకట్,రాజు, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

మహాముత్తారం, జూన్ 25, ప్రభాతవార్త

మహాముత్తారం మండలం లోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో డ్రాప్‌ఔట్ ఫ్రీ విలేజ్ ప్రోగ్రాం కండక్ట్ నిర్వహించారు. అందరూ పిల్లల ను గవర్నమెంట్ స్కూల్స్ కి పంపించాలని అవగాహన కల్పించారు.అదే విధంగా అంగన్వాడిని సందర్శించి పిల్లల పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం కోసం జాబ్ కార్డు ఉన్న వారు అప్లికేషన్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నలో ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం ఆఫీసర్ పృధ్వీరాజ్, డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ తిరుమల్, ప్రేమల్ ఫౌండేషన్ మెంబర్ సహిల్, పంచాయతీ కార్యదర్శి గణపక కిషోర్ తో పాటు గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.



# ఆర్ఎస్ఎస్ మాయలో మోడీ ప్రభుత్వం

## బీజేపీకి దేశ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు.-రాజకీయ శిక్షణ తరగతులలో పొన్నం

*చింతకాని, జూన్ 25, ప్రభాతవార్త :*

ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో బీజేపికి దేశ ప్రజలు చెంప చెల్లుమనే విధంగా తగిన గుణపాఠం చెప్పారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మంగళశారం పేర్కొన్నారు. స్దానిక సీపీఎం కార్యాలయంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో 2వ రోజు రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలలో ఈసారి 400స్దానాలు కేవలం బీజేపీకి దక్కుతాయని దేశవ్యాప్తంగా బీజేపీ నాయకులు వి రవిని కానీ ప్రజలు మాత్రం "కర్ర కాల్చి వాత" పెట్టినట్లుగా గత పార్లమెంట్ స్దానాలు కూడా ఇవ్వలేదన్నారు. ఇండియా కూటమి గణనీయమైన స్దానాలను సాదించిందన్నారు. బీజేపీ ఇతర పార్టీలపై ఆదారపడి అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ ఎన్నికలలో ఇండియా కూటమి ఐక్యత బలంగా ఉండటంతో స్దానాలుకూడా పెరిగాయన్నారు. ఆర్ఎస్ఎస్ ఏది చెబితే అది ప్రదానమంత్రి నరేంద్రమోడీ పాటిస్తారన్నారు. ప్రస్తుతం ఆ పరిస్దితి కనిపించడం లేదన్నారు. ఇండియా కూటమిలో ప్రాంతీయ పార్టీల బలంగా



ఉండటమే ఇందుకు కారణమన్నారు. అయోధ్య రాముడు పేరుతో 3వసారి అత్యధిక మెజార్టీతో అధికారంలోకి వస్తామని బీజేపీ నాయకులు కలలు కన్నారని, ఆ కలలు కలలుగానే మిగిలిపోయాయని ఎద్దేవా చేశారు. మత ప్రాతిపదిక ఆధారంగా రాజకీయాలు చేయాలని బీజేపీ కుట్ర పన్నుతుందని విమర్శించారు. ఆ కుట్రను అయోధ్య ఉన్న పైజాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు కూడా తిప్పి కొట్టారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఎం క్షేత్రస్దాయిలో నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. మారుతున్న రాజకీయ పరిస్దితులకు అనుగుణంగా సీపీఎం నాయకులను, కార్యకర్తలను తయారు చేసేందుకు ప్రతి సంవత్సరం రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులలో సీపీఎం అనుసరించే రాజకీయ విదానాలను కార్యకర్తలకు వివరించడం జరుగుతుందన్నారు. కార్యకర్తలకు రాజకీయ సిద్దాంతం పట్ల అవగాహన కల్పించడం ఈ శిక్షణా తరగతుల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ విధానాలు దేశ ప్రజలకు ఉపయోగపడే విధంగా లేవన్నారు. చట్టసభలలో కమ్యూనిస్టుల బలం తగ్గటం వలన బూర్జువా పార్టీలు పెట్టుబడి దరి, మతోన్మాద విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాలు చేయటమే పరిష్కార మార్గమన్నారు. కార్యకర్తలు సీపీఎం రాజకీయ సిద్దాంతం అవగాహన పెంచుకోవాలని, అప్పుడే రాజకీయ గందరగోళానికి గురికారన్నారు. ఈ శిక్షణ తరగతులలో సీపీఎం మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, నాయకులు వత్సవాయి జానకిరాములు, తోటకూరి వెంకటనర్సయ్య, మద్దిన్ని బసవయ్య, నన్నక కృష్ణమూర్తి, పులియజ్ఞ, నారాయణ, ఆలస్యం రవి, కాటబత్తిని వీరబాబు, రాచబంటి రాము, వాక సతారాంరెడ్డి, దేశబైన ఉపేందర్, లింగం కోటేశ్వరరావు, మడిపల్లి కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న పోస్టులకు కౌన్సెలింగ్ నిర్వహించాలి



*బోనకల్, జూన్ 25, ప్రభాతవార్త*

పదోన్నతుల అనంతరం ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీల కంటే ముందే పదోన్నతుల కౌన్సిలింగ్ నిర్వహించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పదోన్నతులపై బోనకల్ మండలానికి వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఉన్నత పాఠశాలల పర్యటనలో ఆయన మాట్లాడారు. ప్రమోషన్లు నిర్వహించి ఖాళీ పోస్టులు భర్తీ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణకు స్కావెంజర్లను నియమించాలని, విద్యుత్ బకాయిలను రద్దు చేయాలని, ప్రాథమిక పాఠశాల పిఎస్ హెచ్ఎం పోస్టులను అప్‌గ్రేడ్ చేసి అన్ని ప్రాథమిక పాఠశాలలక పిఎస్ హెచ్ం పోస్టులను మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీషు మీడియం టీచర్లను ప్రత్యేకంగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, మండలాధ్యక్షులు బి.ప్రీతం, మండల ఉపాధ్యక్షులు బి.సౌభాగ్యలక్ష్మి, యుటిఎఫ్ సీనియర్ నాయకులు కమలాకర్, విష్ణువర్ధన్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## ఫీకర్‌గడ్డలో మహిళ హత్య..?

*భూపాలపల్లి రూరల్, జూన్ 25, ప్రభాతవార్త*

మున్సిపాలిటి పరిధిలోని ఫకీర్ గడ్డలో అనుమానస్పదంగా వివాహిత మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఫకీర్‌గడ్డకు చెందిన ఇస్లావత్ సుమలత(28) మంగళవారం ఉదయం తమ ఇంట్లో పెంచుకునే గొర్రె పిల్లల ముతకని గొర్రెపల్లితో ఇంటి నుండి బయటకు వెళ్లింది. ఇంతలోనే ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు సమీపంలో విగతా జీవిగా పడి ఉంది. సమాచారం తెలుసుకునన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చూడగా మృతురాలితో పాటు ఒక గొర్రె మృతి చెంది ఉంది. దీంతో పోలీసులు చుట్టుపక్కల వారిని, మృతురాలి తల్లిదండ్రులను విచారించగా భర్తపై అనుమానం వ్యక్తం చేయడంతో భర్తను అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నారు. సంఘటన స్థలానికి డిఎస్పీ సంపత్ రావు, సిఐలు నరేష్ కుమార్, దగ్గు మల్లేష్ యాదవ్, భూపాలపల్లి ఎస్సై దాసరి సుధాకర్, క్లూస్ టీం సిఐ పరిశీలించి, మృతురాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

## శివాలయం నిత్య నైవేద్యానికి విరాళం



*బోనకల్, జూన్ 25, ప్రభాతవార్త*

మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన శ్రీమలినాథ మహా నాగ శివాలయానికి నిత్య నైవేద్యం కోసం రూ.లక్ష విరాళంను అదే గ్రామానికి చెందిన మండేపూడి వెంకటేశ్వర్లు, కస్తూరి కుటుంబ సభ్యులు మంగళవారం అందజేశారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో నివసిస్తున్న మండేపూడి వెంకటేశ్వర్లు, కస్తూరి దంపతుల కుమారుడు, కోడలు శివకళ్యాణ్, లలిత, వారి కుమార్తెలు హాసిక, కేయల చేతుల మీదుగా అందజేశారు. మండేపూడి వెంకటేశ్వరరావు శివాలయ పునర్నిర్మాణంలో విశేష కృషి చేశారు. ఆలయ నిర్మాణ సమయంలో మలినాథ మహానాగ శివాలయం చైర్మన్‌గా పని చేశారు. ఈ శివాలయానికి దేవాదాయ శాఖ నుంచి రూ.25 లక్షలు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించారు. గంలో కూడా ఆలయాభివృద్ధికి రూ. 1.25 లక్షలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుబ్బారావు, బోయినపల్లి వెంకటేశ్వర్లు, తాళ్లూరి రామారావు, మేక వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి బోరు ప్రారంభం

*బోనకల్, జూన్ 25, ప్రభాతవార్త*



మండలంలోని తూటికుంట్ల గ్రామంలో సిలువ బొమ్మ దగ్గర హోప్ చారిటబుల్ సొసైటీ వారిచే వేయించిన మంచినీటి బోరును బోనకల్ ఎస్ఐ మధుబాబు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మాజీ ఎంపిపి తుళ్లూరు రమేష్, మాజీ సర్పంచ్ నోముల వెంకట నర్సమ్మ, పాస్టర్లు పాల్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తుళ్లూరు లక్ష్మి నరసయ్య, తుళ్లూరు కొండలరావు, పాపినేని వెంకటయ్య, పాపినేని అప్పారావు, పాపినేని వెంకట్రావ్, గ్రామస్తులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## మరణానంతరం పార్థీవ దేహం దానం



*మధిరరూరల్, జూన్ 25, ప్రభాతవార్త:*

మరణానంతరం తన పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధన పరీక్షలకు వినియోగించుకొనేందుకు వీలుగా దానం చేసేందుకు సమ్మతించారు మధిర పట్టణానికి చెందిన విశ్రాంత నీటిపారుదలశాఖ అధికారి పాటిబండ్ల పిచ్చయ్య. 2019 డిసెంబరులో మృతిచెందిన తన భార్య విశ్రాంత హెచ్ఎం వాసిరెడ్డి కస్తూరి పార్థివదేహాన్ని కడా ఖమ్మం మమత జనరల్ ఆసుపత్రి పరిధిలోని వైద్యకళాశాలకు స్వచ్ఛందంగా దానం ఇచ్చారు. ఇటీవల తన కుమార్తె ఎన్నారై సూరపనేని పద్మజ మధిరకు వచ్చిన సందర్భంగా తన దేహాన్ని దానం ఇచ్చే విషయమై చర్చించి సమ్మతిని ఇవ్వడం జరిగిందని ఈ మేరకు మధిర మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పారుపల్లి వెంకటేశ్వరరావు సమక్షంలో తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల సంఘం బాధ్యుడు మాధవరావు నాగేశ్వరరావుకు తన తండ్రి శరీర దాన అంగీకార పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసిరెడ్డి రామనాథం చేతులమీదుగా అందజేశారు.

## మధిర అగ్నిమాపక కేంద్రం అధికారిగా బాలకృష్ణ

*మధిరరూరల్, జూన్ 25, ప్రభావార్త:*



మధిర అగ్నిమాపక కేంద్రం అధికారిగా టి.బాలకృష్ణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివేళలా అందుబాటులో ఉంటానని, ఏమైనా అగ్నిప్రమాదం జరిగితే తమకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



*మధిరరూరల్, జూన్ 25, ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మధిర మండలం రాయపట్నం గ్రామ సమీపంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కంచేటి అబ్బయ్య(40) లారీ ఢీకొని మృతిచెందాడు. మధిర టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూటీం దోర్నాల రామకృష్ణ సహకారంతో అబ్బయ్య మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# గుట్కాను నియంత్రించలేరా సారూ!

-ప్రభుత్వ నిషేధమున్నా యథేచ్ఛగా విక్రయాలు-నిషేధం పేరుతో బ్లాక్‌లో అధిక రేట్లకు విక్రయాలు -రూ.లక్షలు ఆర్జిస్తున్న గుట్కా రాయుళ్లు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ప్రభుత్వం గుట్కా విక్రయాలను పూర్తిగా నిషేధించిన విషయం తెలిసిందే..గుట్కాలను విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని ప్రభుత్వం ఆదేశాలను సైతం జారీ చేసింది..ఇవేమీ గుట్కారాయులు పట్టనట్లుగా సాధారణ సమయంలో విక్రయించినట్లుగానే యథేచ్ఛగా గుట్కాలను సరఫరా చేస్తూ దుఖాణాలకు సరఫరా చేస్తున్నారు. అంతేకాదు నిషేధం పేరుతో గుట్కా రేట్లను ఇష్టానుసారంగా పెంచి గుట్కాలకు బానిసైన వారి జేబులకు చిల్లులు వేస్తున్నారు. గుట్కా విక్రయిలను నియంత్రించాల్సిన అధికారులు గుట్కా విక్రయదారులను పట్టుకోలేకపోతున్నారా..లేదా అధికారుల కన్నుగప్పి విక్రయాలు కొనసాగిస్తున్నారా అంటూ పలువురు బాహాటంగానే మాట్లాడుకుంటున్నారు. గతంలో గుట్కాను చీకటి వ్యాపారంగా మార్చుకుని కొంత మంది గుట్కామాఫియా నేడు అదే విధంగా ప్రభుత్వ నిషేధమున్నా సరే యథేచ్ఛగా



గుట్కాలను దుఖాణాలకు సరఫరా చేస్తూ విక్రయాలు కొనసాగింపచేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేవు. అధికారులు గుట్కా వ్యాపారంపై ఉక్కు పాదం మోపితే తప్ప గుట్కా దందాను నియంత్రించే పరిస్థితులు లేవనేది స్పష్టమవుతుంది. రాష్ట్ర ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం గుట్కాలను నియంత్రించినప్పటికీ వాటిని బహిరంగా మార్కెట్లో యథేచ్ఛగా విక్రయిస్తున్నారంటే గుట్కా మాఫియాకున్న అండదండలేంటనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో గుట్కా నిషేధమున్న సమయంలో అడపాదడపా గుట్కా విక్రయదారులను పట్టుకుని కేసులు నమోదు చేసినప్పటికీ అనంతరం వారి చీకటి వ్యాపారం మాత్రంను ఎవ్వరూ నిలువరించలేకపోయారనే ఆరోపణలు లేకపోలేవు. మహబూబాబాద్, ఖమ్మం, కొత్తగూడెం ప్రాంతాల నుంచి గుట్కాలను తీసుకొచ్చి ఇల్లెందు మండల వ్యాప్తంగా గుట్కా వ్యాపారులు యథేచ్ఛగా సరఫరా చేస్తున్నారంటే అందులోనూ ఏకంగా దుఖాణాల్లోనే విక్రయాలు కొనసాగిస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత శాఖ అధికారులు గుట్కాల విక్రయంపై సేతకన్నేయకుండా పకడ్బంధీగా పక్కా ప్రణాళికలతో గుట్కా సరఫరా, విక్రయదారులపై దృష్టి పెడితే గుట్కా విక్రయాలను అరికట్టవచ్చుంటూ గుట్కాలకు బానిసైన వారి కుటుంబ సభ్యులు వాపోతున్నారు. మరి ఈ గుట్కా దందాపై అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## నిబంధనలు పాటించని ద్విచక్రవాహనాలపై కొరడా



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

నిబంధనలకు విరుద్ధంగా నెంబర్ ప్లేట్లు లేని ద్విచక్రవాహనాలను ఇల్లెందు పోలీసులు పట్టుకున్నారు. సోమవారం జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను, సిఐ బత్తుల సత్యనారాయణ పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో బాగంగా నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న 26 ద్విచక్రవాహనాలను పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడ్డ వాహనాలన్నింటికి నెంబర్ ప్లేట్లను అమర్చడంతో పాటుగా నిబంధనల ప్రకారం ఫైన్‌ను సైతం విధించినట్లు పేర్కొన్నారు. అంతే కాదు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడపవద్దని నిబంధనలను పాటించకుంటే కఠిన చర్యలు ఉంటాయని తెలపడంతో పాటుగా వాహనదారులకు కౌన్సిలింగ్ సైతం ఇచ్చినట్లు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ఎస్ఐ సందీప్ కుమార్, పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని 4లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని జూన్ 26న జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఇఫ్ట జిల్లా కార్యదర్శి కొక్కు సారంగపాణి పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని పోలారం, కొమరారం గ్రామాలలో హమాలీ కార్మికులతో కలసి కలెక్టరేట్ ధర్నా ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 4 లేబర్ కోడ్‌లను తెలంగాణలో అమలు చేయబోమని తెలంగాణ అసెంబ్లీలో ప్రభుత్వం తీర్మాణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పందిర్లపల్లి వీరన్న, శ్రీను, శ్రీరామ్, యాకస్వామి, వాంకుడోత్ హచ్చా, రామారావు, రాములు, మద్దెల రవి, రామ్మూర్తి, బుచ్చయ్య, కోటయ్య, తేలే శ్రీను పాల్గొన్నారు.

## బదిలీ అధికారికి ఆత్మీయ వీడ్కోలు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

సింగరేణి ఇల్లెందు ఏరియా వర్క్‌షాపులో డీజీఎం(ఈఅండ్ఎం)గా విధులు నిర్వహించి బదిలీపై రామగుండం-3 ఏరియాకు బదిలీపై వెళ్తున్న విజయశేఖర్‌బాబును ఏరియా జీఎం జాన్ ఆనంద్, అధికారులు ఘనంగా సన్మానించారు. మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో బదిలీ అధికారిని శాలువాలు, జ్ఞాపికలతో ఆత్మీక వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఏరియాలో ఎంతో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందిన అధికారి విజయశేఖర్‌బాబు సేవలు మరిచిపోలేమని బదిలీపై వెళ్తున్న ఏరియాలో అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా ఇంజినీర్ నరసింహారాజు, ప్రాజెక్టు ఆఫీసర్స్ బొల్లం వెంకటేశ్వర్లు, డీజీయం సివిల్ రవికుమార్, క్రిష్టఫర్, మల్లారెడ్డి, ధనుంజయ్‌రెడ్డి, మహేశ్, యూసఫ్, నాగేశ్వర్‌రావు, స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్టూ రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక




ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణంలో నిర్వహించిన ఇఫ్టూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు కే.విశ్వనాథం, ఆరెల్లి కృష్ణలు తెలిపారు. మంగళవారం జరిగిన కౌన్సిల్ సమావేశానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 200 మంది ప్రతినిధులు పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఈ నూతన కార్యవర్గం గత మహాసభ నుంచి కౌన్సిల వరకు జరిగిన ఉద్యమ కార్యక్రమాలను సమీక్షించుకోవడంతో పాటుగా ఉద్యమ కార్తవ్యాలను, తీర్మానాలను చేసుకున్నట్లుగా తెలిపారు. గత భాజపా ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4కోడ్‌లుగా మార్చడాన్ని, ప్రస్తుత ఎన్‌డీఏ ప్రభుత్వం బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని నిరసిస్తూ జులై 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు వివిధ దశల్లో నిరసన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడ్డ కమిటీలో రాష్ట్ర అధ్యక్షుడు కే.విశ్వనాథ్(గోదావరిఖని), ఉపాధ్యక్షుడు పివరదయ్య(నిజామాబాద్), ఉపాధ్యక్షుడు ఎస్‌కె మధార్(మహబూబాబాద్), ప్రధాన కార్యదర్శి ఆరెల్లి కృష్ణ(వరంగల్), సహాయ కార్యదర్శి నున్న అప్పారావు(వరంగల్), కోశాధికారి డి లచ్చన్న(పెద్దపల్లి) తోపాటు 17 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## సింగరేణి జీఎంను కలిసిన సిఐ



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఇల్లెందు నూతన సిఐ బత్తుల సత్యనారాయణ సింగరేణి ఏరియా జీఎం జాన్ ఆనదర్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఇల్లెందు ఏరియాలోని ఉపరితల గనుల వివరాలను జీఎంను సిఐ అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఏరియా జీఎం సైతం సింగరేణి ఆస్తుల పరిరక్షణలో పోలీసు శాఖ సహాయ సహకారాలు ఎల్లవేలలా ఉండాలని అన్నారు. అదే విధంగా సింగరేణి కార్మికవాడల్లో దొంగల సంచారం ఉన్నందున కార్మిక వాడల్లో పోలీసుల పెట్రోలింగ్ నిర్వహించాలని కార్మికవాడల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జీఎం సిఐని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లయ్య, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, యస్ఐ సందీప్, ప్రాధినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రైతులకిచ్చిన మాట నిలబెట్టుకున్న 'మానాల'

గుండాల, ప్రభాతవార్త:

గుండాల మండలం పోతిరెడ్డిపాడు గ్రామంలో గత మూడు నెలల క్రితం ప్రమాదవ శాత్తు అగ్నికి పది మంది రైతుల యాసంగి మొక్కజొన్న పంట ఆహుతైన విషయం విధితమే. అగ్నికి ఆహుతైన పంటచేలను పరిశీలించిన వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ గుండాల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు సంఘటనా స్థలంలోనే రైతులందరికీ మొక్క జొన్న విత్తనాలను ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు మంగళవారం రైతులకు బైయర్ కంపెనీ, సింజంట, ర్యాలీస్, కావేరి



సీడ్స్, అడ్వాంటా కంపెనీల ఆధ్వర్యంలో ఉచితంగా విత్తనాలను అందజేశారు. ఒక్కో రైతుకు 5ప్యాకెట్ల విత్తనాలను అందజేయడం జరిగింది. ఉచితంగా అందజేసిన విత్తనాల విలువ సుమారు రూ.75వేల వరకు ఉంటుంది. దీంతో రైతులు ఎంతో హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఉచితంగా విత్తనాలను అందజేసి మానాల తన మాటను నిలబెట్టుకున్నారని మండల ప్రజలు మానాల వెంకటేశ్వర్లను గొప్ప వ్యక్తిగా అభివర్ణిస్తున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పుల్లకండ ఉపేందర్‌రావు, కోశాధికారి అనుముల వెంకటేశ్వర్లు, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నారాయణమూర్తి, జడ్పీటీసీ వాగమైన రామక్క, మానాల ప్రభాకర్, తమిడిశెట్టి నాగరాజు, మానాల ప్రణీత్, రాంబాబు, అయిత శ్రీశైలం, నాగమల్లయ్య, తాటికొండ వీరన్న, పూజిత్, విత్తన కంపెనీలు పాల్గొన్నారు.

# రాత్రి వేళలో దమ్మపేటకు రాని విజయవాడ బస్సు

దమ్మపేట,ఏజెన్సీ, ప్రభాతవార్త

;అశ్వారావుపేట వయా దమ్మపేట,విజయవాడ బస్ సర్వీసు గత వారం క్రితం ఉదయం గం ;6.30 పునరుద్దరణ చేశారు. విజయవాడ నుండి అశ్వారావుపేట వరుకు నడిపే ఇదే బస్ సర్వీసును వయా దమ్మపేట మీదుగా నడపాలని ప్రయాణికులు కొరుతున్నారు.గతంలో ఈ సర్వీసు సత్తుపల్లి డిపో నుండి రెగ్యులర్గా నడిపారు.ఈ సర్వీసుతో పాటు హైదరాబాద్ సర్వీసు ఉండేది.కరోనా తరువాత ఈ సర్వీసులు రద్దు చేశారు.ఆనాటి నుండి ఈ సర్వీసులు పునరుద్దరించాలని గత మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావుకి సత్తుపల్లి డిపో మేనేజరుకు పలుమార్లు దమ్మపేట గ్రామ ప్రజలు విజ్ఞప్తులు చేసిన బస్ సర్వీసులు పునరుద్దరించ లేదు.గ్రామ ప్రజలు ప్రస్తుత ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దృష్టికి తీసుకు వెళ్ళరు.జారె ప్రయత్నంతో దమ్మపేట బస్ స్టేషన్ లోపలికి బస్‌లు వచ్చేవిధంగా చర్యలు చేపట్టారు.పాత బస్ సర్వీలు జూన్ నాటినుండి పునరుద్దరిస్తామని డిపో మేనేజర్ తెలిపారు.విజయవాడ సర్వీసు ఒక్కటే గత వారం నుంచి నడుపుతున్నారు.ఇదే సర్వీసు రాత్రి పూట దమ్మపేట వరుకు రావటంలేదని ప్రయాణికులు తెలిపారు,ఈ బస్సు దమ్మపేట వరకు రాకపోవటంతో ప్రయాణికులు రాత్రి సమయంలో ఇబ్బంది పడుతున్నారు.ఇక్కడి నుండి చుట్టు ప్రక్కల వ్యాపారులు,హస్పిటల్‌కి వెళ్ళి పేషెంట్లు పనులు ముగించుకుని తిరిగి ఇదే బస్సుకి వస్తారు.బస్ రాత్రి దమ్మపేట రాకుండా మందలపల్లి మీదుగా అశ్వారావుపేట వెళుతుంది.ప్రయాణికులు మందలపల్లి నుంచి రాత్రి దమ్మపేటకు రావలంటే ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.రాత్రి సమయంలో కనీసం ఆటో సర్వీసు అందుబాటులో ఉండదు.ప్రయాణికుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని ఈ బస్ సర్వీసును దమ్మపేట వరకు పొడిగించాలని సత్తుపల్లి డిపో మేనేజరును గ్రామస్తులు కొరుతున్నారు.ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేటకు బస్‌లు వచ్చేవిధంగా చూస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని ప్రజలు కొరుతున్నారు.వివరాలకొసం డిపోమేనేజర్‌ని చారవాణి ద్వారా ప్రయత్నిస్తే అందుబాటులోకి రాలేదు.

## కర్మాగారాన్ని సందర్శించిన గ్రోవర్స్ సొసైటీ సభ్యులు



దమ్మపేట, జూన్ 25 ప్రభాతవార్త:

మండల పరిధిలోని అప్పారావుపేట పామాయిల్ కర్మాగారాన్ని తెలంగాణ ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్‌పామ్ గ్రోవర్స్ సొసైటీ సభ్యులు మంగళవారం సందర్శించారు. ఈ క్రమంలో కర్మాగారంలో వర్టికల్, హారిజంటల్ పద్ధతుల గురించి, రికవరీ, ఎంఇఇ ప్లాంట్ మరియు పవర్ జనరేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. వర్టికల్ విధానంలో ఆయిల్ రికవరీ తక్కువగా వస్తుందన్న దానికి సమాధానంగా మాట్లాడుతూ ఇది విడిగా నడిపి చూడాలని అప్పుడే కరెక్ట్‌గా తెలుస్తుందని చెప్పారు. ఈ ఏడాదికి గత ఏడాదికి పోల్చితే 23వేల టన్నుల తక్కువ ఎఫ్ఎఫ్‌బి వచ్చిందని తెలిపారు.

## అంబేద్కర్ భరోసా పథకాన్ని అమలు చేయాలి



ప్రభాతవార్త- బాలసముద్రం:

కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం(భరోసా) పథకాన్ని వెంటనే అమలు చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామిని నెలబెట్టుకోవాలని జరుగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేకంగా దళితుల, సమగ్ర అభివృద్ధి రక్షణపై చర్చించాలని దళజత బహుజన ఫ్రంట్(డిబీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహ సెంటర్ డిబీఎఫ్ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేవెళ్ళలో జరిగిన సభలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను అమలు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామి ఇచ్చారని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుతనం అమలు చేసిన దళితబంధు పథకం స్థానంలో కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని 12లక్షలకు పెంచి అమలు చేస్తామన్న హామీ హామీగానే మగిలిపోయిందన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పథకానికి వెంటనే మార్గదర్శకాలు రూపొందించి రాష్ట్రంలోని ప్రతి దళిత కుటుంబానికి ఎటువంటి షరతులు లేకుండా అమలు చేయాలని చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా అద్యక్షులు మాదాసి సురేష్, జిల్లా కార్యదర్శులు చుంచు నరేష్, మేకల అనిత, జిల్లా సహాయ కార్యదర్శి పోలెపాక మల్లేశం, న్యాయవాది కలకోటి మహేందర్, డిబిఎఫ్ జిల్లా నాయకులు అయిలయ్య, రాజు, సురేందర్, క్రాంతి, సామాజిక కార్యకర్త కేడల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కర్మాగారాన్ని సందర్శించిన వ్యవసాయ విద్యార్థులు



అశ్వారావుపేట రూరల్, జూన్ 25 ప్రభాతవార్త:

స్థానిక వ్యవసాయ కళాశాలకు చెందిన తృతీయ సంవత్సర విద్యార్థులు మంగళవారం అప్పారావుపేటలో గల పామాయిల్ కర్మాగారాన్ని క్షేత్ర సందర్శన చేశారు. ఈ క్రమంలో కర్మాగారం పనిచేసే విధానం, అందులో గల యంత్రాల పనితీరును తెలుసుకున్నారు. రాష్ట్రంలో పామాయిల్ ప్రాముఖ్యతను, అశ్వారావుపేట పరిసర ప్రాంతాలలో పామాయిల్ పంట విశిష్టతను రీజనల్ మేనేజర్ ఆకుల బాలకృష్ణ, కర్మాగార మేనేజర్ కల్యాణ్ గౌడ్ వివరించారు. నాలుగు గోడల మధ్య చదివే అంశాలను ఇలా క్షేత్ర సందర్శనలో తెలుసుకోవడం విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందని కళాశాల అసోసియేట్ డీన్ హేమంత్ కుమార్ అభిప్రాయ పడ్డారు. ఈ సందర్శనలో సేద్య విజ్ఞాన శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎ సాయి కిషోర్, జగదీశ్వర్‌లు ఉన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం




అశ్వారావుపేట రూరల్, జూన్ 25 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నాయకులు, రైతుల సమక్షంలో సిఎం చిత్రానికి పాలాభిషేకం చేసి మాట్లాడుతూ రైతులకు ఒకేదఫా రూ.2లక్షల రుణమాఫీ ప్రకటించడం గొప్ప విషయమని అన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.

## మహిళాభివృద్ధి శిశు సంక్షేమంపై దృష్టి సారించాలి

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

మహిళాభివృద్ధి శిశు సంక్షేమంపై దృష్టి సారించాలని రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కమీషనర్, సెక్రటరీ వాకాటి కరుణ అన్నారు. మంగళవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, సంక్షేమ అధికారులతో వీడియాఒ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో కొత్త సిలబస్ ప్రవేశపెడుతున్నామని, అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు యూనిఫాం అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి అంగ్వాడీ కేంద్రం మోడల్ కేంద్రంగా ఉండేలా అన్ని వసతులు ఎప్పటికప్పుడు పరీక్షించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది పిల్లలు లోపపోషణతో ఉన్నారని ఆయా జిల్లాల అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు.




అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించిన ఎమ్మెల్యే



దమ్మపేట, జూన్ 25 ప్రభాతవార్త:

శాసనసభ్యులు జారె ఆదినారాయణ మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ప్రజాపాలనలో పాల్గొన్నారు. ఈ క్రమంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి పలు సమస్యలతో వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి వారి సమస్యలను శ్రద్ధగా తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి సత్వరమే సంబంధిత అధికారులతో మాట్లాడిన జారె పలు సూచనలు చేశారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే జారె





దమ్మపేట, జూన్ 25 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా నూతనంగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జితేష్ వి పటేల్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ క్రమంలో కలెక్టర్‌ను శాలువాతో సత్కరించిన జారె మొక్క అందజేశారు. అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ కార్యక్రమానికి యాదవ సోదరుడు డిడిల రూపంలో చెల్లించిన నగదు పెండింగ్ దశలో ఉన్నందున ఆ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## పంచాయతీ కార్మికులకు జారె సంఘీభావం



అశ్వారావుపేట రూరల్, జూన్ 25 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రం కొత్తగూడెం వెళ్ళిన స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కలెక్టరేట్ వద్ద సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని మంగళవారం సందర్శించారు. ఈ క్రమంలో కార్మికులు చేస్తున్న సమ్మెకు జారె సంఘీభావం తెలిపి మాట్లాడుతూ పరిష్కరించదగిన ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

## 28న హంటర్‌రోడ్డులోని ఆసుపత్రి ప్రారంభం

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

ఈ నెల 28న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటన హంటర్‌రోడ్డులోని 4 అంతస్తుల్లో అధునాతనంగా 300 పడకలతో జర్మన్ వైద్య బృందంతో ప్రారంభోత్సవానికి ముస్తాబైన మెడికవర్ ఆసుపత్రిని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు.

# మీరెందుకు భుజాలు తడుముకుంటున్నారు ?

ఆయిల్‌ఫెడ్‌లో అక్రమం జరిగిందని చెప్పలేదే
కొత్త మిషనరీల పనితీరు ఎలా ఉందని ప్రశ్నించాం
ఆమాత్రానికే ఇంత కంగారెందుకు
మీ ఉరుకులు పరుగులు అనుమానాలు పెంచుతున్నది
విషయాలు బయటికి ఎలా పొక్కాయంటూ పోస్టుమార్టం
అంటే లోపల ఏదో జరిగిందనే కదా
రాజకోట రహస్యాలు దాచడానికి ఇది ప్రైవేట్ సెక్టార్ కాదు
రైతు కోసం పనిచేయాల్సిన వ్యవస్థలు నిలబడి నిగ్గుతేల్చాలి

అశ్వారావుపేట-ప్రభాతవార్త

తెలంగాణా ఆయిల్‌ఫెడ్‌లో అసంబద్ధ పోకడలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉండటం బాధాకరం. సమస్య ఒకటైతే దాని పరిష్కారంవైపు ఆలోచించకుండా., మరింత పెద్దది చేసి, కెలికి కెలికి కోతిపుండు బ్రహ్మరాక్షసి లా మార్చి వివాదాన్ని పెంచుకునే అలవాట్లు మాత్రం పోవడం లేదు. అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో 2023-2024 ఆర్థిక సంవత్సరాలకు గాను రూ.62కోట్లు ఖర్చుచేసి, కొత్తగా అమర్చిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానపు మిషనరీ ఎరెక్షన్ పూర్తయింది కదా., మరి ఆ పరికరాలు మనకు ఆశించిన ప్రయోజనాలను అందిస్తున్నాయా ? ఓఈఆర్‌లు పెరిగాయా ? తరిగాయా ? "ఎఫ్‌ఎఫ్ఏ"



శాతమెంత కనిపిస్తున్నది ? అనే సందేహాలకు సమాధానాలు మాత్రమే మంగళవారం నాటి ప్రభాతవార్త కథనంలో కోరడమైనది. ఇందులో తప్పేముంది ? ప్రపంచ ప్రతిష్టాత్మక చంద్రయాన్ ప్రాజెక్ట్‌లో కూడా ఇస్రో శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు చంద్రుడిమీదకు పంపిన ఉపగ్రహం తాలూకూ వివరాలు ప్రజలకు ప్రత్యక్షంగా చూపారు కదా. మరి రూ.62కోట్లతో అమర్చిన అధునాతన మిషనరీ ఏ మేరకు పనిచేస్తున్నదో తెలుసుకునే హక్కు రైతుకు లేదా ? ఫెడరేషన్ ప్రవర్తన చూస్తుంటే అలానే కనిపిస్తున్నది. మంగళవారం నాడు వార్త ప్రచురితమయ్యాక కనీసం ఏ అధికారి స్పందించలేదు. కొత్త మిషనరీలు సత్ఫలితాలను అందిస్తున్నాయని, అనుకున్నది అనుకున్నట్లుగా విజయవంతమై రైతుకు అదనపు ప్రయోజనాలను సమకూరుతున్నాయని గానీ., ఎందుకు వివరించలేకపోతున్నారు. వీళ్ల బయటకు రాకపోతే, వచ్చి వివరాలు అందించకపోతే., అనుమానాలు పెరిగిపోవా ?

**భుజాలెందుకు తడుముకుంటున్నారు**

ప్రభాతవార్త కథనం నేపథ్యంలో కొందరు తెరవెనుక భుజాలు తడుముకుంటున్నట్లు తెలిసింది. " ఈ విషయాలు అసలు అప్పారావుపేట ఫ్యాక్టరీ నుంచి బయటకు ఎలా వెళ్ళాయి ? చెప్పింది మీరా మీరా " అంటూ ఎంక్వయిరీ చేయడం మొదలైంది. రైతుల పక్షాన నిలబడాల్సిన ఐదారుగురు పెద్దలు మరింత ముందుకు వెళ్లి., ఎవరు చెప్పారో తెలుసుకుని వాళ్ళగురించి ఆలోచిస్తామంటూ హెచ్చరికలూ మొదలెట్టినట్లు సమాచారం. ఈ సందర్భంగా మాట్లాడుకోవాల్సిందేమంటే., విషయాలు ఎవరు లీక్ చేశారనేది ఇక్కడ ప్రధానం కాదు. నిజంగా అధునాతన పరికరాలు అనుకున్న స్థాయిలో పనిచేస్తున్నాయా లేదా అనేదానిమీదనే అందరూ దృష్టిసారించాలి. అవి విఫలమయ్యాయని ప్రభాతవార్త ఎక్కడా అనలేదు. కేవలం ఇవాల్యూషన్ మాత్రమే అడిగాం. వీళ్ళిలా విపరీత పోకడలు పోతుంటే "రూ.62కోట్లు గంగలో కలిశాయేమో" అనే అనుమానాలు కలగడానికి వాళ్ళే కారకులవుతున్నారనే విషయం మరచిపోరాదు. మరోమాట చెప్పాలి. అధునాతన పరికరాలు అమర్చినా అనేక సాంకేతిక కారణాల వల్ల ఒక్కోసారి సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. అంతమాత్రాన దాన్ని మానవతప్పిదంగా మార్చి చెప్పలేము. లోపాలుంటే సరిదిద్దుకుని యంత్రాలను మళ్ళీ మనదారికి తెచ్చుకుని ముందుకు వెళతాం. అంతే కానీ సమస్యను ఇలా దారిమళ్ళించడం సరికాదు. జరిగింది జరిగినట్లు రైతులముందుంచడం ఫెడరేషన్ కర్తవ్యం. ఈ ప్రధాన అంశంమీద మరింత లోతైన కథనాలను అందించడం జరుగుతుంది.



## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పీఎఫ్ లెక్కలు వెంటనే తేల్చాలి

**- యాజమాన్యం సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి**

**- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25 :

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సీఎంపీఎఫ్ లెక్కలు వెంటనే తేల్చాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియాలోని పలు విభాగాల కాంట్రాక్టు కార్మికుల సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. ఇప్పటివరకు సీఎంపీఎఫ్ బ్యాలన్స్ చిట్టీలు ఇవ్వలేదని, వెంటనే అందజేయాలన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. మూడు సంవత్సరాల నుంచి సీఎంపీఎఫ్ లెక్కలు తేల్చడం లేదని, చిట్టీలు ఇవ్వడంలేదని అన్నారు. బెల్ట్ క్లీనింగ్ కార్మికులు అనేక సంవత్సరాలుగా కేసీహెచ్‌పీలో పనిచేస్తున్నారని, అయినప్పటికీ వారికి సెమీస్కిల్డ్ వేతనాలు చెల్లించకుండా అన్‌స్కిల్డ్ వేతనాలు చెల్లిస్తున్నారన్నారు. ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల డిస్ట్రిబ్యూషన్ విషయంలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని, యాజమాన్యం ప్రత్యేక చొరవ చూపి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ మణుగూరు బ్రాంచి అధ్యక్ష, కార్యదర్శులు వి.జానయ్య, పి.సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యేను పరామర్శించిన జిల్లా ఎక్సైజ్ అధికారులు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి రాములమ్మ ఇటీవల మృతిచెందడంతో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.జానయ్య మంగళవారం ఎమ్మెల్యే పాయంను కలిసి పరామర్శించారు. తొలుత రాములమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ దుకాణంలో తనిఖీ

పినపాక, జూన్ 25, ప్రభాతవార్త



మండల పరిధిలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను జిల్లా వ్యవసాయ శాఖాధికారి బాబూరావు మంగళవారం స్థానిక వ్యవసాయ శాఖాధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సీతంపేట, ఇ.బయ్యారం, పినపాక గ్రామాల్లో గల ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో తనిఖీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసినటువంటి ప్రతి వస్తువుకు బిల్లులు తప్పని సరిగా ఇవ్వాలని, ఎరువుల దుకాణ యాజమానులకు సూచించారు. అదేవిధంగా తమ వద్ద ఉన్న స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎమ్మార్పీ ధరలకే పురుగు మందులు, ఎరువులు, విత్తనాలు అమ్మాలని అన్నారు. ఎరువులు, పురుగు మందులను అధిక ధరలకు అమ్మినట్లయితే ఆ దుకాణాల లైసెన్స్‌ను రద్దు చేయడమే కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చటర్జీ, అశ్వాపురం మండల వ్యవసాయాధికారి సాయి శాతన్, వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## నూతన కలెక్టర్‌ను కలిసిన కొత్వాల

పాల్వంచ, జూన్ 25 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జితేష్ వి పాటిల్‌ను మంగళవారం డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావుతో పాటు పాల్వంచకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పాల్వంచ వాసులు ఎదుర్కొంటున్న తీవ్రమైన మంచినీటి సమస్య, పారిశుధ్యం లాంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జాలె జానకీరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, సాదం రామకృష్ణ, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కనగాల నారాయణ, కాపర్తి వెంకటాచారీ, గంగుల భువన సుందర్‌రెడ్డి, యర్రంశెట్టి మధు, చింతా నాగరాజు, చౌగాని పాపారావు, శనగ రాంచందర్, వాసుమల్ల సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు స్కూల్స్‌లో అధిక ఫీజులను నియంత్రించాలి



**- మణుగూరు జేఏసీ నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25 :

మణుగూరు మండలంలోని ప్రైవేటు స్కూల్స్‌లో అధికఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మణుగూరు ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావులను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అనుమతిలేని విద్యాసంస్థలను వెంటనే నిలిపివేయాలని అన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం 25శాతం పేదవిద్యార్థుల ప్రవేశాలకు అనుమతించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అనుమతులు పొందిన ప్రైవేటు విద్యాసంస్థలు ఆదివాసీ బిడ్డలకు ఉచితంగా విద్యను అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను వేధిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలను తక్షణమే మూసివేయాలన్నారు. అన్నిప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఫీజులు ప్రకటించి బహిర్గతం చేయాలన్నారు. విద్యాసంస్థల్లో కనీస మౌళికసదుపాయాలు, క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుచేయాలన్నారు. ఇటీవల కాలంలో ప్రైవేటు స్కూల్స్ ఆగడాలు పెచ్చుమీరుతున్నాయని, ఫీజుల కోసం విద్యార్థులను, వారి తల్లిదండ్రులను వేధిస్తున్నారని అలాంటివారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు సోడే రవికుమార్, ఉపాధ్యక్షులు పూనెం రమేష్, ఇర్పా రవికుమార్, గనెబోయిన ముత్తయ్య, పూనెం నాగరాజు, వజ్జా జ్యోతిబసు, కృష్ణ, నరేష్, కోడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు మెరుగైన సేవలందిస్తా



**-అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి**
**-ఐటిడిఏ నూతన పీవో బీ.రాహూల్**
**-మంగళవారం బాధ్యతలు స్వీకరణ**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం ప్రాజెక్టు అధికారిగా బీ.రాహూల్ బాధ్యతలు మంగళవారం స్వీకరించారు. సాయంత్రం పీవో ఛాంబర్‌లో ఐటిడిఏ పీవోగా బాధ్యతలు తీసుకున్న అనంతరం అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బీ.రాహూల్ బ్యాచ్‌కు చెందిన 2020 ఐఏఎస్ ఉన్నతాధికారి. 10వ తరగతి వరకు దయానంద విద్యామందిర్ నారాయణపేట జిల్లాలో చదవగా, ఇంటర్మీడియట్ హైదరాబాద్‌లోని మాదాపూర్ చైతన్య కళాశాలలో పూర్తి చేశారు. బీటెక్ వరంగల్‌లోని నీట్ ఈఈ విభాగంలో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. అనంతరం హైద్రాబాద్ క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ఓ ప్రైవేటు కంపెనీలో నాలుగేళ్ళు ఉద్యోగం చేశానని, ఎన్‌పీడీసీఎల్‌లో ఏఈ ఉద్యోగానికి రెండేళ్ల సెలవు పెట్టి ఢిల్లీలో 2018 ఆగష్టు నుంచి 13 నెలల పాటు సివిల్స్‌కు కోచింగ్ తీసుకోగా, 2019లో పరీక్ష రాసి తొలిసారి సివిల్స్‌కు ఎంపికయ్యారు. సివిల్స్‌లో 272వ ర్యాంకు రాగా, నారాయణపేట జిల్లా నుంచి సివిల్ సర్వీసెస్‌గా ఎంపికైన తొలివ్యక్తిగా గుర్తింపు పొందారు. కొంతకాలం ఖమ్మం జిల్లాలో శిక్షణ కలెక్టర్‌గా పనిచేశారు. 11 సెప్టెంబర్ 2022న మంచిర్యాల జిల్లాకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా నియమించబడి విధులు నిర్వహిస్తూ, ఐటిడిఏ పీవోగా మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన పీవో మాట్లాడుతూ ... ఖమ్మంలో పనిచేసినప్పుడు ఏజెన్సీ ఏరియాలోని గిరిజన గ్రామాలపై కొంత అవగాహన ఉందని, ఏజెన్సీ ఏరియాలోని గిరిజన గ్రామాలలోని ఆదివాసీ గిరిజనులకు నా యొక్క సేవలను తప్పనిసరిగా అందిస్తానని, ఏజెన్సీ ఏరియాలలో గిరిజనుల కోసం సేవలందిస్తున్న అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అందరి సహకారంతో నా యొక్క విధులను సమర్ధవంతంగా నిర్వహించి, గిరిజనుల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని, గిరిజన అభివృద్ధి కోసం పనిచేస్తున్న మనం బాధ్యతగా విధులు నిర్వహించి గిరిజనులకు సేవ చేయడంలో అందరు ముందుండాలని ముఖ్యంగా విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, ఐటిడిఏ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు తమ విదులను బాధ్యతాయుతంగా నిర్వర్తించి గిరిజనులకు మరింత సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో డేవిడ్‌రాజ్, ఏవో భీమ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డీటీఆర్‌వో శ్రీనివాస్, ఎస్.వో.సురేష్‌బాబు, ఆర్‌సీవో గురుకులం వెంకటేశ్వరరాజు, ఏసీఎంవో రమణయ్య, ఏడీ భాస్కర్, ఎఫ్‌డీసీ అశోక్, జేడియం హరికృష్ణ, మేనేజర్, ఆదినారాయణ, డీఎస్‌వో ప్రభాకర్‌రావు, ఏపీవో పవర్ మునీర్‌పాషా, ఏటీడీవో నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## నూతన కమిషనర్‌గా అభిషేక్ ఆగస్త్య బాధ్యతలు స్వీకరణ

**ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, ప్రభాతవార్త**



ఖమ్మం నగర పాలక సంస్థ నూతన కమిషనర్‌గా అభిషేక్ అగస్త్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలో భాగంగా మేడ్చల్ మల్కాజగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న అగస్త్య ఖమ్మం మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వచ్చి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ చాంబర్లో కమిషనర్‌గా బాధ్యతలు స్వీరించారు. నూతన కమిషనర్‌ను అసిస్టెంట్ కమిషనర్ సంపత్ కుమార్, ఎస్ఈ రంజిత్, ఈఈ కృష్ణలాల్ డీవైఈఈ ధరణి,నవ్యాజ్యోతి,ఏఈ సతీష్, ఏసీపీ వసుందర, మున్సిపల్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

**మేయర్‌ను కలిసిన నూతన కమిషనర్ :**

ఖమ్మం నగర పాలక సంస్థ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అభిషేక్ అగస్త్య మేయర్ ఛాంబర్లో నగర మేయర్ పునుకొల్లు నీరజను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మహబూబాబాద్ జిల్లా ట్రైనీ కలెక్టర్‌గా, మేడ్చల్ మల్కాజగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించినట్టు మేయర్‌కు వివరించారు.

## సాగు రైతులకు రైతు భరోసా అందిస్తే మేలు


**రైతుల అభిప్రాయాలు స్వీకరించిన తుమ్మల**

**బూర్గంపహడ్, ప్రభాతవార్త ::**



సాగు చేసుకునే రైతులకు రైతు భరోసా మేలు అని పలువురు రైతులు అభి ప్రాయపడ్డారు. ఎన్నిక ఎకరాలకు రైతు భరోసా అందించాలనే దానిపై క్షుణ్ణంగా రైతుల వద్ద అభిప్రాయాలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సేకరించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక నందు రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలచే రైతు నేస్తం పేరుతో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వారిచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడంతో పాటుగా రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి రైతు వేదికలో ఈ సమావేశానికి హాజరైనటువంటి రైతుల యొక్క అభిప్రాయాలను రాత పూర్వకంగా సేకరించి రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని, క్షేత్రస్థాయిలో పని చేస్తున్నటువంటి జిల్లా వ్యవసాయాధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణం అధికారులకు అందజేశారు. ఈ రైతు వేదిక నందు నిర్వహించనటువంటి రైతు నేస్తం అవగాహన కార్యక్రమానికి ఏటీఏ తాతారావు, మండల వ్యవసాయ అధికారి ఆర్.శంకర్, ఏఈవోలు జేవీడి ప్రసాద్, నాగవైష్ణవి, రవితేజరెడ్డి, ఏడు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల నుంచి విద్యార్థిని అదృశ్యం !






**-ఇల్లందులో ప్రత్యక్షం**
**-తల్లిదండ్రులకు అప్పగించిన ప్రిన్సిపల్**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల నుంచి విద్యార్థిని అదృశ్యమైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు, పాఠశాల సిబ్బంది తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బూర్గంపహాడ్ మండలం కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న లౌక్యశ్రీ మంగళవారం ఉదయం పాఠశాల నుంచి అదృశ్యం అవడంతో గమనించిన పాఠశాల సిబ్బంది, ప్రిన్సిపల్‌కు సమాచారం అందించారు. ఆయన విద్యార్థిని తల్లిదండ్రులను అప్రమత్తం చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రోజు లాగానే సమయంలో విద్యార్థినీలను అందరిని కాలకృత్యాలు తీర్చుకుని అందరిని గమనిస్తున్న సమయంలో విద్యార్థిని అదృశ్యమైన విషయం సిబ్బంది గ్రహించి ఆందోళనగా వెతన సాగారు. విద్యార్థిని తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు విద్యార్థిణి కోసం గాలిస్తున్న సమయంలో ఇల్లందు బస్టాండ్‌లో కనిపించడంతో ఒకసారిగా ఊపిరిపీల్చుకుని పాఠశాల ప్రిన్సిపల్‌కు సమాచారం అందించారు. దీంతో విద్యార్థిని కుటుంబసభ్యులు బాలికను పాఠశాలకు తీసుకుని వచ్చారు. అనంతరం విద్యార్థినిని ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపల్ తాతారావుని సంప్రదించగా గుండాల మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని నాలుగు రోజుల క్రితం పాఠశాలలో చేరిందని ప్రిన్సిపల్ తాతారావు తెలిపారు. విద్యార్థిని ఆచూకి లభ్యమవ్వడంతో ఫిర్యాదు ఉపసంహరించుకున్నట్లు తెలిపారు.

## పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై పాఠ్యపుస్తకాలను, యూనిఫాంను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. విద్యార్థినిలందరూ మంచిగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎం.డీ.నావాబ్, మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




## భరోసా వితరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25 :*



మణుగూరు మండలం సమితిసింగారం పంచాయతీ విద్యానగర్ కాలనీలోని నిరుపేద కుటుంబానికి చెందిన మడిపెద్ది నగేష్ కుటుంబానికి భరోసా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం బియ్యం, నిత్యావసర సరుకులు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ గౌరవ అధ్యక్షులు లింగబాబు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు భరోసా వెల్ఫేర్ సొసైటీ అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే అనేక కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఎండీ అమీనుద్దీన్, సభ్యులు ఇజ్జాల రవికుమార్, సుదీప్తి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో ఫీవర్ సర్వే

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం సమితిసింగారం పంచాయతీలోని విద్యానగర్, రిక్షాకాలనీల్లో ఫీవర్‌సర్వే నిర్వహించారు. జ్వరపీడితుల నుంచి రక్తనమూనాలు సేకరించారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది రాంప్రసాద్, ఉమేష్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## సికిల్‌సెల్ ఎనీమియాపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25 :*



మణుగూరు మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సికిల్‌సెల్ ఎనీమియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో జయలక్ష్మి, సూపర్వైజర్లు సత్యవతి, సుశీల, భద్రమ్మ, పద్మ, సరోజిని, రాజమణి, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రీస్కూల్ టీచర్లకు ట్రైనింగ్

మణుగూరు మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రీస్కూల్ పాఠ్యాంశాలపై పూర్తి అవగాహన కొరకు పూర్వ ప్రాథమిక విద్యయొక్క ఆవశ్యకత గురించి టీచర్లకు ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మూడురోజు పాటు జరుగుతుందని సీడీపీవో జయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సుశీల, సరోజిని, సత్యవతి, పద్మ, సక్కూబాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సులువుగా అర్థం చేసుకునేందుకు ప్రయోగాలు

*అశ్వాపురం,జూన్25,ప్రభాతవార్త.*



విద్యార్థులు సులువుగా అర్థం చేసుకునేందుకు ప్రయోగశాలలో చేసే శోధనలు ఎంతగానో దోహద పడుతాయని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండవీటి వరప్రసాద్ అన్నారు.మంగళవారం ఆయన ఎస్ఎంసీ కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న మరియు ప్రజాప్రతిభ విలేకరి కుందూరు శ్రీనివాసరెడ్డితో కలసి సైన్స్ మాస్టారు పడిశాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రయోగశాలలో 10వ తరగతి తెలుగు మీడియం విద్యార్థులకు భౌతిక రసాయనిక శాస్త్రాలకు సంబంధించిన గోళాకార దర్పణం అయినా పుటాకార దర్పణం యొక్క ప్రధానాక్షంపై వివిధ స్థానాలవద్ద వస్తువును వుంచినప్పుడు ప్రతిబింబం ఏర్పడే విధానాన్ని దాని లక్షణాలను ప్రయోగాత్మకంగా చేసి చూపించిన విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన మెరుగైన విద్య బోధించడమే తమ కర్తవ్యమని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త :*

నగరంలో మమతా సబ్‌స్టేషన్ నుండి మమతా ఫీడరు మెయింటేనెన్స్ పనుల్లో భాగంగా ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నదని ఖమ్మం నాల్గవ పట్టణ ఏఈ ఎండీ అబ్దుల్ ఖదీర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మత్తులో భాగంగా హార్వెస్ట్ స్కూల్, చెరువు బజారు,అబ్దుల్‌కలాం నగర్, పాకబండ పార్క్,కర్నాటక కృష్ణ ట్రాన్స్ఫార్మర్ ఏరియాలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించగలరని కోరారు. అంతేకాకుండా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకూ దంసలాపురం సబ్ స్టేషన్ పరిధిలో కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునున్నట్టు తెలిపారు. అందులో భాగంగా అగ్రహారం కాలనీ, ఎస్ఆర్‌హోమ్స్, దంసలాపురం ఓల్డ్ కాలనీ, న్యూ కాలనీ, సీతారాంపురం, కొత్తూరు ఏరియాలో విద్యుత్ అంతరాయం కలుగనున్నట్టు తెలిపారు. వినియోగదారులు సహకరించగలరని కోరారు.

## హలో మాదిగ ఛలో వరంగల్ కవాతుని విజయవంతం చేయాలి

**కాటారం ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ**

*కాటారం, జూన్ 25, ప్రభాతవార్త*

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్‌లో జూలై 7న నిర్వహించే హలో మాదిగ ఛలో కవాతు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాటారం ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ ఓ ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. మాదిగల జాతిపిత, ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ గారు ఎమ్మార్పిఎస్ ని స్థాపించి 30 వసంతాలు పూర్తిచేసుకున్న క్రమంలో మన మాదిగ మహాజన కవాతు కార్యక్రమానికి పూనుకున్నారని చిరంజీవి మాదిగ పేర్కొన్నారు. ఎస్సి వర్గీకరనే లక్ష్యంగా నిర్వహించే కార్యక్రమానికి కాటారం మండలం లోని ప్రతీ మాదిగ బిడ్డతో పాటు ఎమ్మార్పిఎస్ కార్యకర్తలు తమ బాధ్యతగా భావించి అధిక సంఖ్యలో తరిలివచ్చి కవాతు సభను విజయవంతం చేయాలని చిరంజీవి మాదిగ కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*కాటారం, జూన్ 25, ప్రభాతవార్త*

33 కెవి వల్లంకుంట, తాడిచెర్ల లైన్లో ట్రీ కటింగ కారణంగా నేడు ఉదయం 8:00 గంటల నుండి 11:00 వరకు కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం మండలంలోని ధన్వాడ, గంగారం, దామకుంట సబన స్టేషన్లకు మరియు కొయ్యూరు మండలంలోని కొయ్యూరు, మల్లారం, రుద్రారం, తాడిచెర్ల మరియు పెద్దతుండ్ల సబ్‌స్టేషన్ లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ కాటారం ఏడిఈ నాగరాజు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులందరూ గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## వరద కోతలో గుంతలు పడ్డ చిధినపల్లి ఆర్ అండ్ బి రోడ్

*కాటారం, జూన్ 25, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని గారెపల్లి ప్రభుత్వ దవాఖానా నుండి చిదినపల్లి వరకు వెళ్ళే ఆర్ అండ్ బి రహదారి దంతలపల్లి గ్రపామ మూలమలుపు వద్ద గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాల వరదకు రోడ్ క్రింద భాగంల గోయిలాగా ఏర్పడింది. పైన మాత్రం రోడ్ బాగానే ఉంది కానీ క్రింది బాగం కోతకు గురై గోయి ఏర్పడింది. వాహనాలలో రద్దీ ఉండే ఈ రోడ్డు వాహనాలు ఆపై నుండి వెళితే మాత్రం తప్పకుండా భారీ ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. రోజు వాకింగ్ వచ్చే వారు గమనించి అటువైపు వాహనాలు వెళ్లకుండా మానవత్వంతో బండలు పెట్టారు. దయచేసి ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ఆ గుంతను పూడ్చి వేయాలని, లేకుంటే పెద్ద ఎత్తున ప్రమాదాలు జరగవచ్చని గ్రామ ప్రజలు, రైతులు, వాహనదారులు పాదచారులు కోరుతున్నారు.

## తాడిచర్ల సొసైటీ తాత్కలిక చైర్మన్ గా ఇప్ప మొండయ్య

**-ఎంసీ మీటింగ్ లో ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా సహకార అధికారి**

*మల్హార్‌రావు, జూన్ 25, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవిపై ఉత్కంఠ వీడింది. ఎట్టకేలకు మంగళవారం నిర్వహించిన ఎంసీ మీటింగ్ లో డైరెక్టర్ ఇప్ప మొండయ్య ను తాత్కాలిక చైర్మన్ గా నియమిస్తూ జిల్లా సహకార అధికారి శైలజ ఉత్తర్వులు జారీ చేశారు. సహకార సంఘం కార్యాలయం లో మంగళవారం ఎంసీ మీటింగ్ నిర్వహించగా అందుఓ మొత్తం ఎనిమిది మంది డైరెక్టర్లు పాల్గొన్నారు. పాల్గొన్న డైరెక్టర్లలో ఐదుగురు ఇప్ప మొండయ్యకు మద్దతు తెలపడంతో డిసిఓ ఈ నిర్ణయం తీసుకున్నారు. కాగా మీటింగ్ లో పాల్గొన్న బిఆర్ఎస్ మద్దతు డైరెక్టర్లు సమావేశాన్ని బహిష్కరించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ఒన్న తిరుపతిరావు, మల్కా సూర్క ప్రకాష్ రావు, సర్వ నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్టు ఉద్యోగి ప్లాట్ కబ్జా

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

2007లో లష్కర్ సింగారం సర్వే నెంబర్ 294లో 287 గజాల ఫ్లాట్ కొనుగోలు చేసి ముల్లె ఇందిరా, అదే ప్లాట్‌ను నకిలీ పత్రాలు సృష్టించి బొజ్జ సరోజ పేరుతో డబుల్ రిజిస్ట్రేషన్. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమీప బంధువు రాకేష్‌రెడ్డిపై కబ్జా ఆరోపణలు చేస్తున్న బాధితులు, కోర్టు తీర్పును ఉల్లంఘించి అక్రమంగా నిర్మాణం చేస్తున్నారని, పోలీసులు, మున్సిపల్ అధికారులు కబ్జాకోరులకు సహకరిస్తున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు అక్రమ నిర్మాణాన్ని అడ్డుకొని తమకి న్యాయం చేయాలని కోరుకుంటున్న బాధితులు.



## కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి న ఎడవల్లి



కొత్తగూడెం, జూన్ 25 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్‌ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పలు సమస్యలు వివరించారు. పాల్వంచ మున్సిపాలిటీలో కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను రక్షించాలని, గతంలో రిజిస్ట్రేషన్ అయి ఇల్లు కట్టుకున్న ఇప్పుడు రిజిస్ట్రేషన్ లేకుండా ఆపిన సర్వే నంబర్ 444, 817చ 999, 727 వీటిని పరిశీలించి యధావిధిగా పూర్వంగా ఏ విదంగా రిజిస్ట్రేషన్ అయ్యాయో అదే విధంగా చేయాలని, మున్సిపాలిటీలో ఇల్లు కట్టుకునేందుకు పర్మీషన్ ఇవ్వాలని, పాల్వంచలో పబ్లిక్ పార్కు కట్టాలని మెడికల్ కాలేజీలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పారదర్శకంగా మెరిట్ ప్రకారం ఇవ్వాలని దళారులకు అవకాశం ఇవ్వకుండా చూడాలని మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ మున్నూరుకాపు అధ్యక్షుడు చిన్నంశెట్టి రంగారావు, ఏ బ్లాక్ అధ్యక్షుడు చావా వీరయ్య చౌదరి, పాల్వంచ పట్టణ, మండల ఓబీసీ అధ్యక్షుడు బీఎన్ చారీ, కట్టా సోమయ్య, సీనియర్ నాయకులు ఆరుద్ర సత్యనారాయణ, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు జలీల్, సీనియర్ నాయకులు ముత్యాల హనుమంతరావు, ఇమాన్యూల్, రాం నాయక్, యూత్ నాయకులు యమ్మన భానుతేజ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషనర్





కొత్తగూడెం టౌన్, జూన్ 25 - ప్రభాతవార్త:

నేషనల్ సికిల్ సెల్ అనీమియా ఎలీమినేషన్ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో ఉన్నటువంటి అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. సికిల్ సెల్ అనీమియా లక్షనాలను ప్రజలకు వివరించారు. ఆరు నెలల వయస్సులో ప్రారంభమవుతుందని, అవి ఒకవ్యక్తి నుంచి మరో వ్యక్తికి భిన్నంగా ఉంటాయని, అవి కాలక్రమేణా మారవచ్చని అన్నారు. రక్తహీనత, బాధాకరమైన ఎపిసోడల నొప్పి లేదా విపరీతమైన నొప్పి, చేతులు, కాళ్ల వాపులు వస్తాయని, శరీరంలో ఇన్‌ఫెక్షన్లు తరచుగా సంభవిసానతయని అన్నారు. యుక్త వయసులో లేదా పెరుగుదలలో జాప్యంలాంటి వ్యాధులు కలుగుతాయని, సికిల్ సెల్ అనీమియాను మన దరిదాపుల్లో రాకుండా ఉండాలంటే నీటిని పుష్కలంగా తాగాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని అన్నారు. ఈ కారర్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, పిల్లలు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీ ప్యానల్ అభ్యర్థులను గెలిపించండి



కొత్తగూడెం, జూన్ 25 - ప్రభాతవార్త:

ఏరియాలోని వర్క్‌షాప్‌లో బుధవారం జరిగే క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ ప్యానల్‌ను గెలిపించాలని ఏరియా ఉపాధ్యక్షుడు ఎండఈ రజాక్ కోరారు. సొసైటీ డైరెక్టర్ ఏడు స్థానాలకు పోటీ చేస్తున్నారని, మహిళా రిజర్వేషన్ ఒకటి, ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ ఒకటి, జనరల్ కేటగిరిలో ఐదు మొతనతం ఏడు డైరెక్టర్ స్థానాలకు పోటీ చేస్తున్నారని, ఐఎన్‌టీయూసీ అభ్యర్థులు దుర్గాప్రసాద్, బాబుదీన్, మేంగాని అశోక్, సంఘవీర ఐమంత్స్, రామచంద్రరావు, శ్రీకాంత్‌శర్మలను గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్బర్ట్, రాజేశ్వరరావు, సత్తార్‌పాషా, రవి, నాగమోహన్, రమేష్‌బాబు, భానుచందర్, యాకూబుద్దీన్, పవన్‌కుమార్, కాసర్ల మోహన్, లిక్కి చంద్రశేఖర్, నటరాజ్, సమ్మయ్య, కలవల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## చిన్నారుల పోషణపై ప్రత్యేక దృష్టి

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్25 - ప్రభాతవార్త:



పోషక లోపమున్న చిన్నారులను గుర్తించి వారికి పౌష్టికాహారాన్ని అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. అంగన్‌వాడి కేంద్రాల అభివృద్ధిపై రాష్ట్రస్థాయి అధికారులు, జిల్లాల కలెక్టర్లతో మహిళా, శిశు సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతు పోషకాహారం లోపంతో బాధపడుతున్న చిన్నారులపై ప్రత్యేక దృష్టిని సారించామన్నారు. వారికి బాలామృతం అందిస్తున్నామని, దీనితో ఉత్తమ ఫలితాలు వస్తున్నట్లు గుర్తించామన్నారు. పిల్లలు సాధారణ స్థితికి చేరుకుంటున్నారన్నారు. అంగన్‌వాడి కేంద్రాల్లో మరుగుదోడ్ల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతు అంగన్‌వాడి కేంద్రాల్లో పూర్వప్రాథమిక విద్యను జూలై నుంచి అమలు చేయడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. కేంద్రాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి విజేత, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి: నున్నా

- ఫారెస్టు అధికారుల భూ కబ్జాదారులపై కేసులు నమోదు చేయాలి



కొత్తగూడెం/సుజాతనగర్, జూన్ 25 - ప్రభాతవార్త:

భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని, ఫారెస్టు అధికారుల భూ కబ్జాదారులపై కేసులు నమోదు చేయాలని సుజాతనగర్ మండలం గరీబ్‌పేట పంచాయతీలో గ్రామ సీనియర్ నాయకులు నున్నా బిక్షం, కసనబోయిన లక్ష్మణ్ మాట్లాడుతూ... గరీబ్‌పేట పంచాయతీ పరిధిలో ఉన్న పెద్దమ్మతల్లి దేవస్థానం ఆధీనంలో ఉన్నఫారెస్టు భూమిని చిట్టిరామవరం తండాకు చెందిన కొంతమంది భూ కబ్జాదారులు అక్రమంగా రాత్రికిరాత్రే ఫారెస్టు బీడు భూములను దున్నడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్టు భూములను దున్నించిన వ్యక్తులతో మాట్లాడగా నాకు అధికారులతో సంబంధాలు ఉన్నాయని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్నత అధికారి డ్రైవర్‌గా పనిచేస్తున్నానని, నన్ను ఎవరు ఏమీ చేయలేరని అధికారులతో అనేక సంబంధాలు ఉన్నాయని గరబ్‌పేట నాయకులతో వాగ్వాదానికి దిగడం జరిగింద.ఇ ఫారెస్టు భూమి దున్నించిన వ్యక్తులపై ఫారెస్టు అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనను పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఫారెస్టు డీఎస్‌వో అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కసనబోయిన లక్ష్మణ్, మారుతి, పెద్ద వెంకన్న, కసనబోయిన రాంమూర్తి, నున్నా లక్ష్మయ్య, రెడ్బబోయిన శ్రీను, మేకపోతుల పుల్లయ్య, చీనాల వెంకన్న, రేఖ వెంకటేశ్వర్లు, కలుకుంట్ల వెంకటేష్, కల్యాణ్, నవీన్, పెద్దిరాజు, కృష్ణ పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు, మల్టీ పర్పస్ రద్దుపై ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు



కొత్తగూడెం అర్బన్, జూన్ 25 - ప్రభాతవార్త:

ఎనిమిది నెలల పెండింగ్ వేతనాలు, మల్టీ పర్పస్‌ని రద్దుపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వెంకటయ్య అన్నారు. సమస్యల పరిష్కారానికై మిలిటెండ్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్‌తో కలిసి కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...త్వరలోనే కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దొడ్డా రవి కుమార్, గద్దల శ్రీనివాసరావు, సత్య, భూక్యా రమేష్, పంచాయతీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయిరత్న, గంటా శ్రీనివాసరావు, వెంకటప్పయ్య, తోకల నరేష్‌లు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## సికిల్‌సెల్ ఎనీమియాపై అవగాహన ప్రదర్శన



కొత్తగూడెం కలెక్టరేట్, జూన్25 - ప్రభాతవార్త:

సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై ప్రతిఒక్కరు అవగాహనను పెంచుకోవాలని జిల్లా స్త్రీ,శిశు సంక్షేమశాఖాధికారి విజేత అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లావ్యాప్తంగా అంగన్‌వాడి కేంద్రాల పరిథిలో వ్యాధి పట్ల అవగాహన ర్యాలీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమాధికారి మాట్లాడుతు సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధి శరీరంలోని హిమోగ్లోబిన్‌పై ప్రభావాన్ని చూపుతుందన్నారు. వ్యాధి ప్రభావంతో రోగనిరోధకత క్షీణించి, అనేక జబ్బుల బారిన పడతారన్నారు. గుండెనొప్పి, పక్షవాతం, రక్తపోటు, అంథత్వం, పిత్తాశయ రాళ్లు, గర్భధారణ సమస్యలు, అవయవ నష్టం తదితర వ్యాధులకు కారణమవుతుందన్నారు. వ్యాధి నివారణకు వైద్యారోగ్యశాఖ నిర్వహించే నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రాజెక్టుల సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి ఉపాధ్యాయులు, హెల్త్ విజిటర్స్, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ఆలయ పూజల్లో పాల్గొన్న సింగరేణి డైరెక్టర్



కొత్తగూడెం సింగరేణి, జూన్25 - ప్రభాతవార్త:

ఆలయంలో నిర్వహించిన పూజల్లో సింగరేణి డైరెక్టర్ ఈఅండ్ఎం సత్యనారాయణరావు పాల్గొన్నారు. మంగళవారం కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ద్వాదశ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం



కొత్తగూడెం టౌన్, జూన్ 25 - ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు ఆరోగ్యలక్ష్మి కేంద్రంలో సీకిల్ సెల్ ఎనీమియా వ్యాధి అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కౌన్సిలర్ సాహేరాబేగం హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోడీ 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి రహిత భారత్‌గా మార్చుడానికి పిలుపునివ్వడం జరిగిందని, దానిలో భాగంగా, సికిల్ సెల్ ఎనీమియా వంశపారంపర్యంగా వచ్చే వ్యాధులలో ఒకటి, ఇది ఎర్ర రక్త కణాల నిర్మాణంపై ప్రభావం చూపుతుందని, ఇది శరీరం అంతటా ఆక్సిజన్ ప్రభావం చూపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూవో విజేత, ఏసీడీపీవో అరుణకుమారి పాల్గొన్నారు.

## ఆటోబోల్తా పడి 16 మంది వ్యవసాయ కూలీలకు గాయాలు

### - క్షతగాత్రులను పరామర్శించిన సాబీర్‌పాషా



లక్ష్మీదేవిపల్లి, జూన్ 25 - ప్రభాతవార్త:
మండలంలోని మైలారం గ్రామం సమీపంలో మంగళవారం సాయంత్రం వ్యసాయ కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా పడింది. 16 మంది కూలలకు గాయాలయ్యాయి. వీరిలో బొర్రా వీరబాబు, కోరం పార్వతి, చింతా సుజాత, మూలకం ఉమ అనే కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. చింతపెంట గూడెం గిరిజన గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మైలారం పరిధిలోని పొలాల్లో కూలీ పనులు ముగించుకొని తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు. ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. జరిగిన సంఘటన బాధకారమని అన్నారు. మెరుగైన చికిత్స అవసరమున్న క్షతగాత్రులను ఇతర ఆస్పత్రికి రిఫర్ చేయాలని సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, పూనెం శ్రీనివాస్, భూక్యాదస్రు, లక్ష్మీపతి, కోడి లింగయ్య ఉన్నారు.

## మితిమీరిన ఓవర్‌లోడ్ వల్ల ఆటోబోల్తా

### - ఒకరి పరిస్థితి విషమం
### - చిన్న ఆటోలో 17 మంది ప్రయాణం





లక్ష్మీదేవిపల్లి, జూన్ 25 - ప్రభాతవార్త:
మితిమీరిన ఓవర్‌లోడ్ వల్ల గట్టుమల్ల సమీపంలో ఆటో బోల్తా పడింది. ఈ సంఘటన మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. చింతపెట్ట గూడెం, బంగారుచెలక గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మంగళవారం పనుల నిమిత్తం గట్టుమల్ల ప్రాంతంలో మొక్కజొన్న గింజలు నాటేందుకు వెళ్లారు. ఒకే ప్యాసింజర్ ఆటోలో మొత్తం 16 మంది కూలీలు, డ్రైవర్‌తో కలిసి 17 మంది ఉన్నారు. పనులు ముగించుకున్న తర్వాత అదే ఆటోలో తిరుగు ప్రయాణం అయ్యారు. ఒకే ఆటోలో మితిమీరిన ఓవర్‌లోడ్‌తో ఆటో కంట్రోల్ కాలేక అదుపుతప్పి బోల్తా పడింది. ఆటో డ్రైవర్ కొర్రగట్ట ప్రవీన్ అనాలోచిత కారణంగా ఎక్కువ మందిని ఎక్కించడం వల్ల ఈ ప్రమాదం చోటు చేసుకుందని క్షతగ్రాతులు తెలిపారు. హుటాహుటిన వారిని కొత్తగూడెం సర్వజన ఆస్పత్రికి తరలించారు. వీరిలో బొర్రా వీరబాబు అనే వ్యవసాయ కూలీ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. దీనిపై లక్ష్మీదేవిపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ముగిసిన సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు

భూపాలపల్లి, జూన్25, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు మంగళవారంతో ముగిసాయి. ఈనెల 23, 24, 25 తేదీలలో జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన శిక్షణ తరగతులు ముగిసినట్లు జిల్లా కార్యదర్శి బందు సాయిలు తెలిపారు. ఈ సమావేశాల్లో ఎన్నికల సమయంలో కాంగ్రేస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయాలని కోరుతూ సీపీఎం ఆద్వర్యంలో పోరాట ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈనెల 28న భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో సింగరేణికి ప్రవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని సాయిలు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుదారి రమేష్, గడప శేఖర్, మేకల మహేందర్, నేటి నరేష్, గంపల గోవర్ధన్, రాజశేఖర్, దువ్వల భారతి, రజిత, సరోజన, సునిత తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాల ప్రవేశాలకు విద్యార్థుల ఎంపిక



చంద్రుగొండ, జూన్ 25 - ప్రభాతవార్త:
తెలంగాణ క్రీడా పాఠశాలలో నాల్గవ తరగతిలో ప్రవేశానికి క్రీడల్లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులను ఎంపిక చేయనున్నుట్లు ఎంఈవో సత్తెనపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం జిల్లా విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ క్రీడా పాఠశాలలో నాల్గవ తరగతిలో ప్రవేశానికి క్రీడల్లో ఉతనతమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను ఎంపిక చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈ నెల 27వ తేదీన మండల వనరుల కేంద్రం వద్ద క్రీడలు నిర్వహించి క్రీడల్లో రాణించిన 20 మంది బాలికలను, 20 మంది బాలురను ఎంపిక చేసి జిల్లా స్థాయిలో జరగబోయే పోటీలకు పంపడం జరుగుతుందని అన్నారు. అక్కడ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను గుర్తించి క్రీడా పాఠశాలల్లో చేర్పించుకోవడం జరుగుతుందన్నారు.

## చెరువుగట్లపై దేవాలయాల వద్ద వ్యర్థాలు వేసే వారిపై చర్యలు తీసుకోవాలి





చంద్రుగొండ, జూన్ 25 - ప్రభాతవార్త:
నిత్యం ప్రజలు సంచరించే ప్రాంతాల్లో కొంత మంది వ్యాపారస్తులు వ్యర్థాలను ఇష్టం వచ్చినట్లుగా వేయడం వల్ల ప్రజలకు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని వ్యర్థాలు వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న చెరువు కట్టపై ఉన్న ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద కొంతమంది చికెన్‌షాపు నిర్వాహకులు, నూడిల్స్ పాయింట్ యజమానులు, హోటల్ నిర్వాహకులు మాంసం, వ్యర్థాలను, కవర్లు, కుళ్లిపోయిన తినుబండారాలను వేయడంతో ఆ ప్రాంతంలో వెళ్లే గ్రామస్తులు, భక్తులు దుర్వాసన భరించలేక పోతున్నారని, ఈ విషయంలో గతంలో పంచాయతీ అధికారులకు తెలియజేసినా కనీసం పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బోగి కృష్ణయ్య, నల్లమోతు రఘుపతిరావు, హిందూ యాక్టివిస్ట్ మరకాల రవీందర్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు భూక్యా రాంపండు పాల్గొన్నారు.

## ముగిసిన మొదటి విడత పాలీసెట్ కౌన్సిలర్



కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 25 - ప్రభాతవార్త:
పాలిటెక్నిక్‌లో ప్రవేశాలకు నిర్వహించిన మొదటి విడత కౌన్సిలర్ మంగళవారంతో ముగిసింది. మొత్తం 850 మంది విద్యార్థులు పాల్గొని తమ సర్టిఫికెట్లను పరిశీలన చేయించుకున్నారని ప్రిన్సిపాల్ నాగముని నాయక్ తెలిపారు. 22వ తేదీన 340 మంది, 23వ తేదీన 348 మంది, 24వ తేదీన 172 మంది, 25వ తేదీన 90 మంది విద్యార్థులు తమ సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరైనట్లు చెప్పారు. 27వ తేదీ వరకు వెబ్ ఆప్షన్, 30వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుందని అన్నారు.

## మృత కుటుంబానికి ఆర్థిక సహాయం

భూపాలపల్లి, జూన్25, ప్రభాతవార్త
ఇటీవల మరణించిన మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న పంగ రమేష్ కుటుంబానికి తెలంగాణ గ్రామ రెవిన్యూ అధికారుల సంక్షేమ సంఘం ఆద్వర్యంలో మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని భార్యకు రూ. 10 వేల నగదును అందజేయటం జరిగింది.




### పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## పనివేళలను పాత పద్ధతిలో కొనసాగించాలి




కొత్తగూడెం, జూన్ 25 - ప్రభాతవార్త:
ఈ మధ్య సింగరేని సంస్థలో పనివేళలను మారుస్తూ యాజమాన్యం సర్క్యూలర్ జారీ చేసిందని, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘాల అభిప్రాయ సేకరణకు హెడ్డాఫీస్‌లో జీఎం పర్సనల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జీఎంలు, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు. జీఎం పర్సనల్ తెలిపిన పని వేళల మీద సమీక్షించారు. ఈ పని వేళల్లో మార్పు వల్ల ప్రధాన కార్యాలయ సిబ్బంది, అధికారులు ఇబ్బంది పడుతున్నారని, ఒంటి గంట కాగానే, సాయంత్రం 5 గంటలు కాగానే సిబ్బంది, అధికారులు తమ టేబుల్స్‌ని వదిలి వెళ్తున్నారని, ఆ రోజు జరగాల్సిన పని కుంటు పడుతూ మరుసటి రోజుకు వాయిదా పడుతుందని, జూనియర్ అధికారులు కూడా వెళ్లిపోవడం వల్ల అధికారులు దూర ప్రాంతాల నుంచి వచ్చిన అధికారులకు సరైన సమాధానం చెప్పలేక పోతున్నారని, సమన్వయంతో సాఫీగా నడుస్తున్న పద్ధతిని ఎందుకు కోరి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పాత పనివేళలు కొనసాగించాలని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ వంగా వెంకట్, కార్పోరేట్ కార్యదర్శి రమణమూర్తి యాజమాన్యాన్ని కోరారు.

## లంబాడీల హక్కుల కోసం కదం తొక్కుదాం



కొత్తగూడెం టౌన్, జూన్ 25 - ప్రభాతవార్త:
గిరిజన లంబాడీల హక్కుల కోసం కదం తొక్కుదాం... ఛలో హైదరాబాద్ గోర్ బంజారా జాతీయ సమ్మేళనానికి వేలాదిగా తరలండి... లంబాడీ హక్కుల పోరాట సమితి సమన్వయ కమిటీ కో కన్వీనర్, న్యాయవాది రమేష్ నాయక్ పిలుపునిచ్చారు. పోస్టాఫీస్ సెంటర్ వద్ద జరిగిన ఎల్‌హెచ్‌పీఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జూలై 1వ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతి వేదికగా గోర్ బంజారా జాతీయ సమ్మేళనం, లంబాడీ హక్కుల పోరాట సమితి ఎల్‌హెచ్‌పీఎస్ 28వ ఆవిర్భావ దినోత్సవ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్‌వో మోహన్ నాయక్, నాగేశ్వరరావు నాయక్, మాలోత్ రమేష్, రవి, సురేష్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌ఆర్ కుటుంబానికి గండ్ర పరామర్శ

భూపాలపల్లి, జూన్25, ప్రభాతవార్త
ఎన్ఎస్ఆర్ గ్రూప్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్‌రావు తండ్రి రామారావు ఇటివల మరణించగా మంగళవారం భూపాలపల్లి మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాడ సానుభూతిని తెలిపారు.

## విద్యుత్ ఘాతంతో దుక్కిటెద్దు మృతి

చిట్యాల, జూన్ 25, ప్రభాతవార్త
మండలకేంద్ర శివారు వెంకట్రావుపల్లి(సి) గ్రామానికి చెందిన మద్దునూరి రాజ్‌కుమార్‌కు చెందిన దుక్కిటెద్దు విద్యుత్ ఘాతంతో మంగళవారం మృతి చెందింది. 11కేవి ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో ఎద్దు మేత కోసం వెళ్లగా ఎర్త్‌వైర్‌కు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది.

## అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని సమస్యలే

# మౌలిక వసతులు కరువు

### -మరమ్మత్తుల కోసం నిరీక్షణ-కాంపౌండ్ వాల్ లేక చిన్నారుల అగచాట్లు

**కారేపలి, జూన్ 25, ప్రభాతవార్త :**

చిన్నారులకు విద్యాబుద్దులు నేర్పించడంతో పాటు గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించే అంగన్వాడీ కేంద్రాలు సమస్యలతో సతమతమవుతున్నాయి. అరకొర వసతులతో కేంద్రాలకు వచ్చే పిల్లలు నిత్యం ఇబ్బంది పడాల్సిన దుస్దితి నెలకొంది. సంబంధిత అధికారులు ప్రభుత్వానికి మరమ్మత్తులు చేయాల్సిన కేంద్రాల వివరాలను పంపిన నేటి వరకు నిధులు మంజూరు కాకపోవడం పలు కేంద్రాల్లో మనుగడ ప్రశ్నార్దకంగా మారుతుంది.





కనీస మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, మురుగుదోడ్లు లేకపోవడం వల్ల అంగన్వాడీ సిబ్బందితో పాటు, అక్కడికి వచ్చిన గర్భినీలు, బాలింతలు, పిల్లలు ఇచ్చిందిపడుతున్నారు. కొన్ని చోట్ల త్రాగునీటిని కూడా పిల్లలు ఇంటి నుంచి తెచ్చుకునే పరిస్దితి నెలకొంది. చిన్నారులు గాలి, వెలుతురు లేని ఇరుకైన గదుల్లోనే చదువు కొనసాగించాల్సి వస్తుంది. చిన్నారుల ఆట, పాటలకు సరైన వసతులు లేవు. సింగరేణి మండలంలో 132 అంగన్వాడీ కేంద్రాలలో 66 కేంద్రాలకు సొంత బిల్డింగులు ఉండగా వాటిలో 24కేంద్రాలు బాగానే ఉన్నా 33కేంద్రాలకు మర్మమత్తులు కోసం అదికారులకు నివేధిక అందజేశారు. 27 అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. కాగా 66 అంగన్వాడీ కేంద్రాలలో 44 కేంద్రాలకు విద్యుత్ సరఫరా ఏర్పాటు చేశారు. మిగతా 22కేంద్రాలకు విద్యుత్ సరఫరా చేయాల్సి ఉంది. మండల పరిధిలోని తులసియాతండా కేంద్రంలో కాంషౌండ్ వాల్ లేకపోవడంతో పాటు బోర్



పనిచేయకపోవడం వల్ల త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. పేరుపల్లి అంగన్వాడీ కేంద్రాలు కాంఫౌండ్ వాల్ లేకపోవడంతో పాటు మంచినీటి సరఫరా సక్రమంగా జరగకపోవడం చిన్నారుల సంరక్షణకు ఇబ్బందికరంగా మారింది. ఇకపోతే పేరుపల్లి అంగన్వాడీ కేంద్రం వద్ద టాయిలెట్స్ లేక ఇబ్బందుల పాలౌతున్నారు. అదే విధంగా మోకాళ్ళ వారి గుంపు అంగన్వాడీ కేంద్రంకు వర్షాకాలంలో బిల్డింగు గోడకు వర్షపు నీరు నిమ్ము వేయడంతో ఇబ్బందికరంగా మారింది. సొంత భవనాలు ఉన్నా... చాలా కేంద్రాల్లో కరెంటు సౌకర్యం లేదు. కరెంటు ఉన్న చోట ఫ్యాన్లు లేక ఎండ వెడిమికి చిన్నారులు తల్లడిల్లి



పోతున్నారు. అద్దె భవనాలు ఇరుకైన గదులు, వెలుతురు లేని చీకటి గదుల్లో చిన్నారులు సతమతమవుతున్నారు. కరెంటు, ఫ్యాన్లు లేని పరిస్దితులలో 6ఏళ్ళ లోపు చిన్నారులు అవస్థలు వర్ణణాతీతం. కొన్ని అంగన్వాడీ కేంద్రాలను ఒకే గదిలో నిర్వహిస్తూ అక్కడే వంట చేస్తుండటంతో గదుల్లో వేడి మరీంత పెరుగుతోంది. అలాగే మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాలకు మరమ్మత్తుల కోసం జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చిన ఇప్పటివరకు ఏలాంటి నిధులు విడుదల కాకపోవడం ప్రధాన సమస్యగా మారింది. వీటికి సంబంధించి సీడీపీవో దయామణి వివరణ అడగ్గా పలు అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తులకు సంబంధించి నిదులు మంజూరు అయ్యాయని త్వరలోనే వాటికి రిపేరు చేయిస్తామన్నారు.

## ప్రభుత్వాలు మారుతున్నా ప్రాజెక్టులు పూర్తి కావటం లేదు

*- సీతారామతో సింగరేణికి నీరు అందించాలి- సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలి -కండిషన్ లేకుండా రుణమాఫీ చేయాలి*

**కారేపల్లి, జూన్ 25,, ప్రభాతవార్త :**

ప్రభుత్వాలు మారుతున్న సాగునీరు అందించే ప్రాజెక్టులు సకాలంలో పూర్తి కావడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కారేపల్లిలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతులకు హాజరైన ఆయన కార్యకర్తలకు క్లాసులు బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో ప్రాజెక్టులు పథకాల పేరుతో ప్రజలను మభ్యపుచ్చి ప్రాజెక్టు పక్కన పెట్టడం, పథకాల అమలుపై కొర్రీలు పెట్టడం పాలకులకు పరిపాటైందని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టుతో సింగరేణి మండలాన్ని సస్యశ్యామలం చేయవచ్చని అన్నారు. సీతారామ ప్రాజెక్టు నీటితో సింగరేణి మండలం అంతా సాగునీరు అందించేలా ప్రాజెక్టు కాల్వ రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలలో ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి నేడు కుటుంబానికి రూ. 2లక్షలంటూ కొర్రీలు పెట్టటం సరికాదన్నారు. బ్యాంకులలో రుణం తీసుకున్న ప్రతి రైతుకు రూ. 2లక్షలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీలో గత ప్రభుత్వం చేసిన మానవ,




సాంకేతిక తప్పిదాలను అధిగమించి రైతు అన్ని రుణాలు మాఫీ వెంటనే చేయాలని కోరారు. వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతుకు కౌలు రైతుతోసహా రైతు భరోసా రూ. 15వేలు అందించాలన్నారు. దేశ రాజకీయ ఆర్ధిక అంశాలపై ప్రతి కార్యకర్త అవగాహన కలిగి ఉండాలని కోరారు. సోషల్ మీడియా అసత్య ప్రచార వరవడిలో చిక్కుకోకుండా సమాజ చైతన్యంలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొంబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, బానోతు బన్సీలాల్, పండగ కొండయ్య, ముండ్ల ఏకాంబరం, కుర్సం శ్రీను, పాసిన్ని నాగేశ్వరరావు, అజ్మీర శోభన్ పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### స్పాట్ అడ్మిషన్‌ను సద్వినియోగం చేసుకోండి...

### ఆదర్శ కళాశాల ప్రిన్సిఫల్ అక్తర్

**కారేపల్లి, జూన్ 25, ప్రభాతవార్త :**



కారేపల్లి ఆదర్శ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ గురువారం ఉదయం 9:30నిమిషాలకు కళాశాలలో నిర్వహించబడునని ప్రిన్సిపల్ అక్తర్ తెలిపారు. మండల కేంద్రంలోని ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఏర్పడిన ఖాళీలకు గాను (ఎంపీపీ, బైపీసీ, సీఈసీ, ఎంఇసీ) స్పాట్ అడ్మిషన్ ద్వారా ప్రవేశాలు కల్పించబడతాయని ప్రిన్సిపల్ అన్నారు. కళాశాలలో అడ్మిషన్ పొందదలచిన విద్యార్థులు తమ ఒరిజినల్ ధృవపత్రాలు 2సెట్ల జిరాక్స్ కాఫీలతో కళాశాల ఆఫీస్ రూమ్‌లో సంప్రదించగలరని ప్రిన్సిపల్ అక్తర్ తెలిపారు. ఈ సీట్ల కేటాయింపు 10వ తరగతిలో పొందిన జీపీఏ మార్కుల ప్రాతిపదికన భర్తీ చేయబడునని అన్నారు.

### ఇంటర్ బెటర్మెంట్ ఫలితాల్లో క్రాంతి విద్యార్థులకు రాష్ట్రస్థాయి మార్కులు



**వైరా, జూన్25,ప్రభాతవార్త:**

ఈనెల24వ తేదీన ప్రకటించిన ఇంటర్ బెటర్మెంట్ ఫలితాల్లో క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించారని విద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ఓ ప్రకటనలో తెలియజేశారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైరనమన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో షేక్ సానియా 462/470, షేక్ రియాజ్ 462/470,బైపిసి విభాగంలో జి.భాగ్యలక్షినమ 422/440, సిఈసి విభాగంలో ఎం.గౌతమి 470/500, ఎం.శ్రావణి 444/500, ఎన్.భవాని 436/500, సిహెచ్.సౌజన్య 428/500, హెచ్ఈసి విభాగంలో ఎండి.ఫరీనా 440/500 రాష్ట్రస్థాయి మార్కులు సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చచైరనమన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపాల్ సిహెచ్.కృష్ణారావు,ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధ మహిళలకు ఆర్థిక సహాయం

**వైరా, జూన్25,ప్రభాతవార్త:**

వైరా స్థానికులు కొత్తూరు వెంకటరమణ కఉమారుడు మనోజ్ 17వ వర్ధంతి సందర్భంగా వైరా పెన్షనర్ల ప్రోత్సాహంతో వైరా పెన్షనర్ భవన్‌లో నివసిసునతన్న అనాధ వృద్ధ మహిళలకు కొత్తూరు వెంకటరమణ, సులోచన దంపతులు వారి కుమారుడు స్రవంత్ నూతన వస్త్రాలు,రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి వైరా మండల పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో టివి.కృష్ణయ్యసూరి, పెంటయ్య, ఎం.వాసుదాస్, షేక్ వలీజాన్, చల్లా కృష్ణారావు, ఎస్.వెంకటేశ్వరరావు, జి.సుబ్బయ్య, , కె.పురుషోత్తంరావు



తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన రైతుల నాలుగేళ్ల కల

## యాతాలకుంటలో రైతుల సంభరాలు

*సత్తుపల్లి, జూన్ 25, ప్రభాతవార్త:*

సీతారామప్రాజెక్టు లిఫ్టు పథకానికి భూములు ఇచ్చిన రైతులకు నాలుగేళ్ల నుండి ఎదురు చూస్తున్న నష్ట పరిహారం రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు విడుదల చేయడంతో ఇంత కాలం నుండి ఎదురు చూస్తున్న రైతుల కల నెరవేరినట్లయింది. సత్తుపల్లి మండలం, యాతాలకుంట గ్రామానికి చెందిన కొంత మంది రైతులకు చెందిన దాదాపు 140 ఎకరాల భూమిఈ ప్రాజెక్టు కింద అవసరం ఉండటంతో ఇట్టి భూముని నీటిపారుదలశాఖ, రెవెన్యూశాఖల సంయుక్త ఆధ్వర్యంలో సర్వేలు చేసి గత నాలుగేళ్ల క్రితం స్వాధీనం చేసుకోవడం జరిగింది. వ్యవసాయమే జీవనాధారంగా పెట్టుకొని జీవిస్తున్న రైతాంగానికి మార్కెట్ రేటు ప్రకారం ఎకరం రూ. 25 లక్షలు కేటాయించాలని రైతులు డిమాండ్ చేసుకుంటూ వచ్చారు. 2013 జాతీయ భూ సేకరణ చట్టం ప్రకారం ఈ ప్రాజెక్టుకు ఇచ్చిన రైతాంగానికి ఎకరం భూమికి రూ. 10.50 లక్షల చొప్పున రేటు కట్టి పై గ్రామానికి చెందని రైతులకు వారి వ్యక్తిగత



ఖాతాలకు సోమవారం రూ. 10 కోట్లు జమ చేయడం జరిగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తీసుకున్న ఈ భూములకు నష్ట పరిహారం ఇవ్వకుండా జాప్యం చేశారని, ఈ కాంగెస్ ప్రభుత్వంలోనైనా మా మొర ఆలకిస్తారో లేదోనని నిర్వాసిత రైతులు ఎదురు చూస్తున్న తరుణంలో ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రూ. 10 కోట్లు జమ చేయడంతో రైతుల కళ్లల్లో ఆందనబాష్పాలు వెల్లివిరిసాయి. భూ నిర్వాసిత రైతులు గతంలో రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌ల దృష్టికి పలు సార్లు తీసుకెళ్లడంతో వీరి కృషి ఫలితంగా ప్రభుత్వం నుండి రైతులకు నష్ట పరిహారం నిధులు విడుదల చేయించారు. యాతాల కుంట గ్రామంలో నిర్వాసితులకు నిధులు విడుదల కావడంతో



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు రైతులు మంగళవారం పూలుజల్లి, కేక్ కట్ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాల్లో రైతులు తమ్మిన రవి, భట్టు మధుసుధన్‌రెడ్డి, పల్లె రామకృష్ణ, మండె నర్సింహారావు, రాంప్రసాద్, తాటి మోహన్‌రావు, తుర్స భాను చందర్, సవలం ప్రభాకర్ తదితర రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, చల్లగుళ్ల నర్సింహారావు, కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసీ జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, గాదె చెన్నారావు, ఉడతనేని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గారు ... ఈ రోడ్డు నిర్మించండి

## సత్తుపల్లి , వేంసూరు మండలాల రైతులు వేడుకోలు

*సత్తుపల్లి, జూన్ 25, ప్రభాతవార్త:*

విత్తనం నాటిన దగ్గరి నుండి పంట చేతికి వచ్చేంత వరకు రైతులు పడే కష్టం అంతా ఇంతా కాదు. తీరా పంట చేతికి వచ్చిన తరువాత దీని భద్రంగా ఇంటికి చేర్చడం సైతం మరో ఎత్తు రైతుకి. పొలాల మధ్య నుండి మట్టి రోడ్డుపై చేతికి వచ్చిన పంటలను వాహనాల మీద ఇంటికి తరలించడం కష్టసాధ్యం అవుతుందని రైతులు ఆవేధన చెందుతున్నారు. ఒకొక్క సారి వర్షం వచ్చినప్పుడు ఈ మట్టి రోడ్డు మీద నీరు చేరి బురదమయమై రైతులను కొన్ని ఏళ్ల నుండి రాకపోకలకు ఇబ్బందులు పెడుతుందని సత్తుపల్లి వేంసూరు మండలాలకు చెందిన రైతులు ఆందోళన చెందుతున్నారు. మండల పరిధిలోని సధాశివునిపాలెం గ్రామం నుండి తుంబూరు గ్రామం వెలుపల నుండి వేంసూరు మండలం కందుకూరు గ్రామ అగ్రహారం భూముల వరకు బీటి రోడ్డు నిర్మించాలని, సత్తుపల్లి, వేంసూరు మండలాల రైతులు ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌ను కోరుతున్నారు. పూర్వం వరి పొలాలమీదుగా ఉన్న ఈ మట్టి రోడ్డు సధాశివుని పాలెం గ్రామం నుండి తుంబూరు గ్రామ సమీప పొలాల మీదుగా వేంసూరు మండలం, కందుకూరు గ్రామం వరకు దాదాపు 5. కి.మీటర్ల పొడవున ఈ మట్టి



రోడ్డును భీటిగా రోడ్డుగా నిర్మించి రైతులు పడుతున్న ఇబ్బందులు తొలగించాలని రైతులు కోరుతున్నారు. పొలాల సమీపంగుండా ఉన్న మట్టి రోడ్డు గత కొన్ని సంవత్సరాల నుండి పండిన ధాన్యాన్ని రైతులు ఇళ్లకు తీసుకెళ్లడానికి వర్షాకాలం నేపథ్యంలో వర్షాలు కురిసి రోడ్డు బురదమయంగా కావడం వల్ల రైతులు ధాన్యాన్ని తీసుకెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ రోడ్డుకు బీటి రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయిని రైతులు కోరుతున్నారు. సధాశివుని పాలెం, తుంబూరు, వేంసూరు మండలంలోని రైతులకు చెందిన దాదాపు 300 ఎకరాలకు పైగా భూములలో పంటు సాగు చేస్తున్నారని అట్టి భూములలో పండించిన పంటలను ఇళ్లకు తీసుకెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని వీరి ఇబ్బందులు తొలగిపోలంటే ఈ మట్టి రోడ్డును బీటి రోడ్డుగా మార్చాలని రైతులు వేడుకుంటున్నారు. ఇదే రహదారికి గతంలో గ్రావెల్ రోడ్డు మంజూరు చేసి గ్రావెల్ పోయడం జరిగిందని, బీటి రోడ్డుగా మార్చాలని గతంలో పలు సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఆయా ప్రాంత రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ రోడ్డును బీటి రోడ్డుగా మార్చాలని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌ను, మరియు రాష్ట్ర వ్యవసాయశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావులను పై మండలాలకు చెందిన రైతులు కోరుతున్నారు.

# స్త్రీ శక్తి భవన్‌లో డిఆర్‌డివో రివ్యూ మీటింగ్

*సత్తుపల్లి, జూన్ 25, ప్రభాతవార్త:*

సత్తుపల్లి స్త్రీ శక్తి భవన్‌లో ఖమ్మం డిఆర్‌డివో సన్యాశయ్య మంగళవారం సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఈవోఏలు, సెర్ప్ అంశాల మీద రీ ఫేమెంట్స్,బుక్స్ నిర్వహణ, స్కూల్ యూనిఫామ్స్ స్టిచ్చింగ్, మండలంలో నిర్వహించే క్యాంటిన్, బ్యాక్ యార్డ్ ఫౌల్ట్రీ మధర్ యూనిట్, మిల్క్ యనిమల్స్, మీసేవా కేంద్రాలు తదితర అంశాలపై సన్యాశయ్య ఈవోఏఈలకు, సిబ్బందికి గైడ్ లైన్స్ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఏపిఎం సుబ్బారావు, డ్వాక్రా ఈవో రత్నకుమారి, సీసీలు రామారావు, శ్రీనివాస్, కృష్ణ, నరేందర్, ఎంఎస్



ఇందిర, ఈఏఓలు తదితరులు హాజరైనారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## సిమెంట్ బల్లలు వితరణ అభినందనీయం



*తల్లాడ, జూన్ 25, ప్రభాతవార్త*

తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బల్లలు వితరణ చేయడం అభినందనీయం అని ఎస్సై కొండలరావు కొనియాడారు. తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తల్లాడ పోలీస్‌స్టేషన్ ఆవరణనందు సిమెంట్ బల్లలు వితరణ చేశారు. ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ జన సమూహం ఎక్కువగా ఉన్న చోట వారు రిలాక్స్ కావడానికి సిమెంట్ బల్లలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ దారా శ్రీనివాసరావు, సెక్రటరి నంబూరు కనకదుర్గా ప్రసాద్, ఎలెక్ట్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు, శీలం వెంకటరెడ్డి, కటికి వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి సీతారామిరెడ్డి, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, గుర్రాల బ్రహ్మారెడ్డి, చాపల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాల కోసం ఆందోళనకు సిద్ధమవుతున్న పంచాయితీ కార్మికులు



*కల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త*

పెండింగ్ వేతనాలు, పెంచిన వేతనాలు కోసం, ఉద్యోగ భద్రత కోసం ఆందోళనలకు సిద్ధమవుతున్నామని పంచాయితీ కార్మికులు మంగళవారం ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. కల్లూరు మండల పరిధిలోని గ్రామీ ప్రాంతాలలో పనిచేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులకు గత కొన్ని నెలలుగా వేతనాలు అందకపోవడం, పెండింగ్ వేతనాలు ఇవ్వకపోవడం, ఉద్యోగ భద్రతలో అలసత్వం వహించడం తదితర సమస్యల కోసం దశల వారీ ఆందోళనలకు సిద్దమవుతున్నామని, అదే విధంగా ఉన్నతాధికారులకు తమ సమస్యలను తెలియపరిచేందుకు అనుమతులు ఇవ్వాలని ఎంపిడిఓ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, శేషగిరిరావు, బాబూరావు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

*కల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త*



మండల పరిధిలోని చెన్నూరు గ్రామానికి చెందిన మైలవరపు నాగేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతుండటంతో విషయం తెలుసుకున్న పొంగులేటి, మువ్వా యుత్ సభ్యులు మంగళవారం రూ. 10 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి, మువ్వా యువసేన సభ్యులు మన్నే చంటి, కొడవటి అశోక్, మాదాల నారాయణ (బుజ్జి), గంద్ర ఉపేంద్ర, కోలా రాము, బాణాల సాయి, గంద్ర రాము, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అందంగా ముస్తాబౌతున్న భక్తరామదాసు ఆడిటోరియం

## -కనువిందు చేయనున్న భక్తరామదాసు తైలవర్ణ చిత్రాలు-మరొక మూడు నెలల్లో నూతన ఆడిటోరియం ప్రారంభం

*నేలకొండపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:* భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాత, పరమ భక్తాగ్రేసరుడు, ప్రముఖ వాగ్గేయకారుడు భక్తరామదాసు (కంచర్ల గోపన్న) జన్మస్థలమైన నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం ఆవరణ నందు దాదాపు రూ.2.30కోట్లు వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న భక్తరామదాసుఆడిటోరియం నిర్మాణం ప్రారంభంకు సిద్ధమౌతోంది. ఇక్కడ నూతనంగా



నిర్మిస్తున్న భక్తరామదాసు ఆడిటోరియం అందంగా రూపుదిద్దుకుంటోంది. కొత్తగా నిర్మిస్తున్న భక్తరామదాసు ఆడిటోరియం కొత్త సొగసులతో సుందరంగా రూపొందుతున్నది. తొలుత ఆడిటోరియం నిర్మాణ పనులు కొంత జాప్యం జరిగినప్పటికి ఆతర్వాత పనులు కొంత వేగం పుంజుకున్నాయి. ఇక్కడి భక్తరామదాసు ధ్యాన మందిరం నందు జరిగే జయంతి. ఆరాధనోత్స వాలు జరుపుకునేందుకు సరియైన వేదికలు, వసతులు లేకపోవడంతో ధ్యాన మందిరం ఆవరణలోనే భక్తరామదాసు కీర్తనల కచేరీలు, ఇతర కళాప్రదర్శనలు తాత్కాలిక వేదికలు ఏర్పాటు చేసి గత కొన్నేళ్ళుగా నిర్వాహకులు నిర్వహిసు _న్నారు. 1955లో ఇక్కడి భక్తరామదాసు జన్మస్థలం నందు భక్తరామదాసు ధ్యాన మందిరం నిర్మాణ పనులు



ప్రారంభమై 1961లో పూర్తి అయ్యాయి. అప్పటి నుంచి భక్తరామదాసు జయంతి, ఆరాధనోత్స వాలు మందిరం ఆవరణలోనే నిర్వాహకులైన భక్తులే నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే, 2000 సంవత్సరంలో ఇక్కడి భక్తరామదాసు ధ్యాన మందిరం కొంత ఆధునీకరణ చేసారు. స్థానిక భక్తులు, ప్రజల అభ్యర్థన మేరకు గత 2017లో అప్పటి రాష్ట్ర ఆర్అండ్బి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో భక్తరామదాసు ఆడిటోరియం నిర్మాణం కొరకు రూ.2.30 కోట్ల నిధులు



మంజూర్ చేసారు. ఆతర్వాత 2018లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భక్తరామదాసు ఆడిటోరియం నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసారు. ఈ ఏడాది ఫిబ్రవరి 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరిగిన భక్తరామదాసు 391వ జయంతి ఉత్సవాలను ఇక్కడ నిర్మించే నూతన భక్తరామదాసు ఆడిటోరియం నందు జరపాలని అప్పటి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ భావించారు. అయినప్పటికి ఆశించిన స్థాయిలో ఆడిటోరియం నిర్మాణ పనులు జరగకపోవడంతో ఆవరణలోనే ఏర్పాటు చేసిన వేదికలో జయంతి ఉత్సవాలను నిర్వహించాల్సి వచ్చింది. అయితే, ప్రస్తుతం ఇక్కడ నూతనంగా నిర్మిస్తున్న భక్తరామదాసు ఆడిటోరియం నందు భద్రాచలం లోని శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయం, ఆదేవాలయంతో భక్తరామదాసుకు ఉన్న అనుభందాన్ని, ఇతర ఘట్టాలను గుర్తు చేసే విధంగా ఆడిటోరియం గోడల పైన బొమ్మలతో



ఆయా ఇతివృత్తాలను అందంగా తీర్చిదిద్దారు. ఈ చిత్రాలు భక్తులను, పర్యాటకులను ఆకర్షించే విధంగా తైలవర్ణ చిత్రాలను అందంగా రూపొందించారు. ఈ గోడల పైన చిత్రీకరించిన అందమైన బొమ్మల కళారూపాలకు దాదాపు రూ.10లక్షలు వ్యయం అయ్యిందని ప్రచారం జరుగుతోంది. ఈ నూతన ఆడిటోరియం నందు దాదాపు 500మంది భక్తులు కూర్చుని కచేరీలను, కళారూపప్రదర్శనలను తిలకించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నూతన భక్తరామదాసు ఆడిటోరియం నిర్మాణ పనులు దాదాపు 80శాతం పూర్తి అయ్యాయి. ఈ ఆడిటోరియంకు గల మెట్లు, మరుగుదొడ్లు, నడక దారి ఇతర పనులు పూర్తికావల్సి ఉంది. మరొక మూడు నెలలో ఇక్కడి భక్తరామదాసు నూతన ఆడిటోరియం అందంగా ముస్తాబై పూర్తి

# పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు పంపిణీ

*కామేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:* కామేపల్లి మండలం టేకులతండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలను మంగళవారం పంపిణీ చేశారు.భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, ఖమ్మం డీడీ ద్వారా పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని, విద్యార్థులకు ఆరు రకాల నోటు పుస్తకాలను,రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలు,ఉచిత దుస్తులను పంపిణీ చేశారు.ఐటీడీఏ భద్రాచలం సారధ్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలను బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో గిరిజనులకు చేయూతను అందిస్తున్నందుకు గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, అమ్మ



ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ హర్షం వ్యక్తం చేశారు.అదే విధంగా భద్రాచలం ఐటీడీఏ పీవో, ఖమ్మం డీడీకి, ఏటీడీవోకి, ఏసీఎంఓకి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.రాజేశ్వరి, ఉపాధ్యాయులు మాలోతు రాజానాయక్, సపావట్ కిషన్ నాయక్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ సపావట్ బుజ్జి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణవాయువునకు మొక్కలను నాటుదాం

*గుండాల, ప్రభాతవార్త:* ప్రతి జీవి మనుగడ ప్రాణవాయువుతోనే సాధ్యమని అటువంటి ప్రాణవాయువును అందించే మొక్కలను ప్రతి ఒక్కరు విధిగా నాటి సంరక్షించాల్సిన బాధ్యత ఉందని గుండాల పీహెచ్సీ వైద్యాధికారి మనిష్రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్సీ ఆవరణలో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు వివిధ రకాల మొక్కలను నాటారు. ఔషధ మొక్కలైన తులసి, రణపాల, నేల ఉసిరితోపాటుగా ఏపుగా పెరిగే ములగ, చింత, వెలగ, కరివేపాకు, జామ, నేరేడు తదితర



జాతుల మొక్కలను నటినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు ప్రాణవాయువును అందించడమే కాకుండా అనేక రకాలుగా తోడ్పాడునందిస్తాయని తెలిపారు. పర్యావరణంను కాలుష్యకోరల నుంచి కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు విధిగా బాధ్యతాయుతంగా మొక్కలను నాటడంతోపాటుగా కాపాడే బాధ్యతను తీసుకున్నప్పుడే ఫలితం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ, ల్యాబ్ టెక్నీషియన్ రమేశ్, ఎంటీఎస్ సత్యం, హెల్త్ అసిస్టెంట్లు రాఘవులు, భిక్ష, ఏఎన్ఎంలు అరుణ, మంగ వేణి, ధనమ్మ, కమల, అనసూర్య, మీనా, ఎంఎల్ ఎచ్పీ, మౌనిక, సంగీత, డిఈవో సత్తిబాబు, కోటయ్య పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# రాజకీయాల నుంచి మతాన్ని వేరు చేయడమే లక్ష్యం: రవీందర్



*నేలకొండపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:* రాజకీయాల నుంచి మతంను వేరు చేయడమే లక్ష్యంగా కమ్యునిస్టులు ముందుకు సాగాలని ప్రముఖ విద్యావేత్త బోడపట్ల రవీందర్ వెల్లడించారు. ఆదిశగా కమ్యునిస్టులు పని చేయాలని ఆయన చెప్పారు. బోదులబండ గ్రామం నందు కట్టెకోల కోదండం 40వ వర్ధంతిని సందర్భంగా అంతోటి లక్ష్మయ్య నగర్ నందు జరుగుతున్న నేలకొండపల్లి మండల సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణా తరగతులలో భాగంగా రెండవ రోజైన మంగళవారం జరిగిన శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్గా మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి వ్యవహరించారు. ఈశిక్షణా తరగతిలో మతం-మతోన్మాదం అనే అంశం పై బోడపట్ల రవీందర్ మాట్లాడుతూ హిందూ మతం అనేది ఒక జీవన విధానమన్నారు. ప్రకృతిలో వచ్చే మార్పులను బట్టి ఏదో శక్తి ప్రభావం ఉందని ప్రజలు అజ్ఞానంగా విశ్వసిస్తారని ఆయన చెప్పారు. అదే మతంగా ఆచరిస్తారని ఆయన చెప్పారు. కమ్యునిస్టులు భౌతికవాదులని, రుజువుకు నిలబడేదే భౌతికమని నమ్ముతారని ఆయన చెప్పారు. విద్యార్థులను, యువకులను ఆకర్షించే అనేక కార్యక్రమాలను నిర్వహించి కమ్యునిస్టు భావజాలంను వ్యాప్తి చేయాలని ఆయన కోరారు. అనంతరం సిపిఎం పార్టీ నిర్మాణం అనే అంశం పై మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి మాట్లాడుతూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఉద్యమాలను రూపొందించాలని ఆయన కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, కట్టెకోల వెంకన్న, రచ్చ నర్సింహరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, బెల్లం లక్ష్మీ, అమిరబోయిన భిక్షం, దేగల వెంకటేశ్వరరావు, మారుతి కొండలరావు, ఇంటూరి అశోక్, ఎడ్ల తిరుపతిరావు, పెద్దిరాజు నర్సయ్య, వల్లంచెట్ల భాస్కరరావు, రాసాల నవీన్, శీలం అప్పారావు, సిరికొండ నాగేశ్వరరావు, దండా సూర్యనారాయణ, చింతలపాటి భాస్కర్, అనంతు ఎల్లయ్య, సీతారాములు, స్టాలిన్, యలమద్ది లెనిన్, బొడ్డు మధు, లింగరాజు, పెరుమాళ్ళు, మారుతి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పొన్నెకల్లు ప్రాథమిక,ఉన్నత పాఠశాలలో చట్టాలపై విద్యార్థులకు అవగాహన



*కామేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త :* కామేపల్లి మండలం పొన్నెకల్ ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు,మహిళలకు సఖి, భరోసా షీటీం, ఏహెచ్టీయు, డీహెచ్ఈడబ్ల్యు ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బి.సీతారామ్ అధ్యక్షతన మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫోక్సో చట్టం, పోలీసు చట్టాల గురించి పలు టోల్ ఫ్రీ నెంబర్ల గురించి,ఫోన్ల వినియోగం అనర్థాలు, మహిళలు ఆకతాయిల నుండి ఆత్మరక్షణ, వేధించే వారికి ఏలాంటి శిక్షలుంటాయి అనే పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరమ్మ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీలా వినోద,ఉపాధ్యాయ బృందం, గ్రామ సమాఖ్యకు చెందిన సబితారెడ్డి, అంగన్వాడీ టీచర్లు జ్యోతి, పద్మ, లత, బుల్లి, సూర్యకళ, లక్ష్మీ, రూప్సీ, భవాని, మెడికల్ సిబ్బంది రూప, రాధిక, ఆశా వర్కర్లు, విజయ తదితరులు పాల్గొన్నారు.

# రికవరీలు తగ్గించే కుట్రలను అడ్డుకోవాలి

**డిమక్ పౌడర్‌ని రైతులకు విక్రయించాలి**

**ప్రైవేటు కంపెనీల ఏరియాల్లో ఫ్యాక్టరీలెక్కడ**

**అక్కడి లేతతోటల గెలలు నష్టాన్ని తెస్తాయి**

**అక్రమాలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించరాదు**

**జోనల్ సొసైటీ రైతు సంఘం**



**అశ్వారావుపేట/సత్తుపల్లి**

తెలంగాణా ఆయిల్‌ఫెడ్ యాజమాన్యంలోని పామాయిల్ మిల్లుల్లో రికవరీలను తగ్గించి చూపే ఏ సందర్భాన్నీ అంగీకరించేది లేదని, తెలంగాణా ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ పామాయిల్ గ్రోయర్స్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు తుంబూరు ఉమామహేశ్వరరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య లు స్పష్టం చేశారు. అప్పారావుపేట యూనిట్‌లో అమర్చిన రూ.63కోట్ల అధునాతన పరికరాల నేపథ్యంలో మంగళవారం నాటి ప్రబాతవార్త కథనానికి వారు స్పందించి, తమ సభ్యులతో సందర్శించి వివరాలడిగి తెలుసుకున్నారు. ఆరిజెంటల్ స్టెరిలైజర్ సత్ఫలితాలనిస్తుండగా, వర్టికల్ విధానాన్ని తేవడంలో ఆంతర్యమేంటని అడిగారు. సాంకేతికను అందిపుచ్చుకోవడం అనివార్యమైన ప్పటికీ, తద్వారా దుష్ఫలితాలొస్తున్నప్పుడు ఆ మార్గం దేనికో తెలపాలన్నారు. ఓ పక్కన ప్రైవేటు ఫ్యాక్టరీల్లో ఈ సిస్టంని అనుసరిస్తున్న సందర్భంలో అక్కడా ఓఈఆర్ గణనీయంగా తగ్గుతున్నదని తెలిసినా, ఇలాంటి నిర్ణయాలవెనుక ఏంజరుగుతున్నదో వివరించాలని డిమాండ్ చేశారు. పబ్లిక్ సెక్టార్‌లో కేవలం రైతు ప్రయోజనాలనే చూడాలి తప్ప, వ్యాపార లాభాలకూ ప్రాకులాటలు ఎంతవరకూ సబబో ఆలోచించాలన్నారు. అప్పారావుపేట ఫ్యాక్టరీలో అమర్చిన కొత్త ప్లాంట్ల పనితీరు, వాటి ప్రయోజనాలపై తక్షణం స్వేతపత్రం విడుదల చేయాలని కోరారు.

### ప్రైవేటు ఫ్యాక్టరీల ప్రాసెసింగ్ యూనిట్ల పరిస్థితి ఏమిటి

రాష్ట్రంలో ప్రైవేటు కంపెనీలకు కేటాయించిన ఫ్యాక్టరీ జోన్స్‌లో వారు తోటలైతే పెంచారు తప్ప, ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టుకోకపోవడం వల్ల ప్రత్యక్షంగా ఈ పర్యవసానం ఆయిల్‌ఫెడ్ రైతులమీద పడుతున్నదని వీరు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ ఫ్యాక్టరీలు పెట్టనందున ఆ లేత తోటల్లోని గెలలను వందలకిలోమీటర్ల దూరంలోని అప్పారావుపేట, అశ్వారావుపేట లకు తెచ్చి దింపుతున్నారన్నారు. దీనివల్ల మన ఓఈఆర్ గణనీయంగా దెబ్బతింటున్నదని, అంతే కాకుండా అంతదూరంనుంచి రావడానికి చాలా సమయం కూడా పడుతున్నందున ఆ సరుకు నాణ్యతకూడా ఉండదన్నారు. అందువల్ల రాష్ట్రస్థాయిలో ఆలోచించి, ప్రైవేటు వాళ్ళతో ప్యాక్టరీలైనా పెట్టించాలి, లేదా ఏరియానైనా ఫెడరేషన్ వాల్చుకోవాలన్నారు. లేకపోతే ఇలా అత్యధిక రవాణా ఖర్చులు వాళ్ళకిచ్చి ఫ్రూట్‌దిగుమతి చేసుకోవడం సరికాదని తేల్చిచెప్పారు. అప్పారావుపేట ఫ్యాక్టరీలోని డిమక్కుపౌడర్‌ని నెలల తరబడి ఇలా నిల్వపెట్టుకుంటే, గాల్లోని తేమ ప్రభావంతో తిరిగి అది తన పాత స్వభావాన్ని సంతరించుకునే ప్రమాదమున్నదని, అందువల్ల ట్రేటిండ్ కోసం చూడకుండా దాన్ని తొందరగా వదిలించుకోవాలని సూచించారు. సరసమైన ధరలకు రైతులకు అందిస్తే ఎరువుగా వాడుకుంటారని ప్రతిపాదించారు. యాంత్రీకరణ యావత్తూ ఒకే కాంపౌండ్‌లో కేంద్రీకృతం కాకుండా ప్రాసెసింగ్‌ని పలు ప్రాంతాలకు విస్తరించాల్సిన అవసరాన్ని వీళ్ళు నొక్కి చెప్పారు. వీటిపై ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ కూడా స్పందించారు. మల్టీఎఫెక్టివ్ అవాపరేషన్ సిస్టం (ఎంఈఈ) ప్లాంటు అనేది కేవలం డిమక్ పౌడర్‌కోసమో, లేదా అందులో మిగిలిపోయిన సిపిఓ కోసమో కాదన్నారు. పొల్యూషన్ కంట్రోల్‌బోర్డ్ నామ్స్ ప్రకారం ప్రాసెసింగ్ కోసం వినియోగించి, తిరిగి బయటకు తెచ్చుకున్న నీటిని శుద్ధిచేసి, తిరిగి ఫ్యాక్టరీ అవసరాలకోసం వినియోగించడానికే అన్నారు.

# ఆన్‌లైన్ మనీ సర్క్యులేషన్ స్కీమ్ పేరిట ఘరానా మోసం

**-రూ.100కోట్లు డిపాజిట్‌లు సేకరించినట్లు ప్రచారం**

**-లభోదిబోమంటున్న బాధితులు**

**-ఆన్‌లైన్ మోసాలకు పాల్పడున్న వ్యక్తి పై పోలీసులు కేసు నమోదు**

**-బాధితుడు రామారావు పోలీసులకు ఫిర్యాదు**

**నేలకొండపల్లి, జూన్ 25 ప్రభాతవార్తః**

ఆన్‌లైన్ మనీ సర్క్యులేషన్ స్కీమ్ పేరిట రూ.100కోట్లకు మోసాలకు పాల్పడిన ఘరానా మోసగాడి ఉదంతం వెలుగులోకి వచ్చింది. అసలుకు రెట్టింపు లబ్ది చేకూరుతుందనే ప్రచారంతో అత్యాశకు గురై మోసపోయిన బాధితులు ఆవేదన చెందుతున్నారు. ఆమాయకులను నమ్మించి ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న మంగాపురంతండాకు చెందిన వీరన్న అనే వ్యక్తి పై నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఆన్‌లైన్ మనీ సర్క్యులేషన్ స్కీమ్ పేరిట ఏర్పాటు చేసిన సంస్థ ద్వారా అమాయకులైన లబ్దిదారుల నుంచి దాదాపు రూ.100కోట్ల వరకు వసూళ్ళు చేసినట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. కేవలం రెండు వందల రోజులలో పెట్టుబడికి రెండింతలు లాభం చేకూరుతుందనే నిర్వాహకుల ప్రచారానికి ఆకర్షితులైన సామన్య ప్రజలు ఈ ఆన్‌లైన్ నిర్వాహకుల మోసాల భారిన పడ్డారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండాకు చెందిన వీరన్న అనే వ్యక్తి 2023 జూన్ 18న ఎస్‌ఎస్‌వి ఆన్‌లైన్ మనీ సర్క్యులేషన్ పేరుతో ఒక సంస్ధను ప్రారంభించారు. ఈ సంస్దకు దాదాపు 3వేల మంది సభ్యులున్నట్లు తెల్సింది. ఈ కంపెనీలో చేరటానికి సభ్యత్వం ఎలాంటి రుసుము లేదు. వ్యాపారం చేయడానికి రూ.5వేలకు తక్కువ కాకుండా పెట్టుబడి పెట్టాలి. రెండు వందల రోజులలోనే అమౌంట్ డబుల్ అవుతుంది. ఒక్కక్కొరు ఎన్ని పెట్టుబడుల అయినా పెట్టుకోవచ్చు. అమాయకులైన ప్రజలు అత్యాశతో భారీగా పెట్టుబడులను పెట్టినట్లు తెల్సింది. ప్రజల నుంచి డిపాజిట్‌లు సేకరించేందుకు సంస్ద సిఇవో తానే అని చెప్పుకుంటూ కొందరు ఎండిలను కూడా ఏర్పాటు చేసుకుని డిపాజిట్‌లు భారీగా వసూళ్ళు చేసినట్లు తెలుస్తోంది. అయితే, గత రెండు నెలలుగా చెల్లింపులు నిల్చిపోవడంతో భాదితులు ఆంధోళనకు గురైనారు. డిపాజిట్ చేసిన భాదితులు సిఇవోను, ఎండిలను పలుమర్లు గట్టిగా నిలదీసి ప్రశ్నించినప్పటికి ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో చెన్నారం గ్రామంకు చెందిన మానుకొండ రామారావు అనే భాదితుడు రూ.4.37లక్షలు మేరకు తాను డిపాజిట్ చేసానని, బాగా ఆర్దికంగా నష్టపోయానని, తనకు న్యాయం చెయ్యాలని నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో సామవారం రాత్రి ఫిర్యాదు చేసారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు నేలకొండపల్లి ఎస్సై తోట నాగరాజు తెలిపారు.



## నేత్రపర్వంగా రామయ్య కల్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్ధపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## రామయ్య సేవలో ప్రముఖులు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారిని మేజర్ జనరల్ ఆర్కే సింగ్ (రిటైర్డ్), అడ్వైజర్ (ఎల్‌డబ్ల్యూఈ) తెలంగాణ దర్శించుకున్నారు. భద్రాచలం చేరుకున్న ఆయనకు ఏఎస్పీ పరితోష్ పంకజ్ మర్యాదపూర్వక స్వాగతం పలికారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకోగానే దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలి కారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రద క్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో సాయిబాబా శాలువాతో సన్మానించారు. శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## సికిల్‌సెల్ అనీమియాపై అవగాహన ర్యాలీ

**-పాల్గొన్న ఎమ్మెల్యే డా.తెల్లం**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం సీడీపీవో నవ్యశ్రీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నుంచి సికిల్‌సెల్ అనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీను మంగళవారం నిర్వహించారు. ఈ ర్యాలీకు ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ .. జూన్ 19 నుంచి జూలై 3 వరకు ప్రతి పీహెచ్‌సీ సబ్‌సెంటర్‌లో అంగన్‌వాడీ సెంటర్ నందు, సికిల్‌సెల్ అనీమియా స్క్రీనింగ్ టెస్టులు చేస్తారని, దీని గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి 0 నుంచి 40 సంవత్సరాలలోపు పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం సీడీపీవో నవ్య మాట్లాడుతూ .. ప్రతి అంగన్‌వాడీ టీచర్ తన పరిధిలో ఉన్న అందరికి అవగాహన కల్పించి స్క్రీనింగ్ టెస్టుకు తీసుకురావాలని సూచించారు. ఈ ర్యాలీలో జడ్పీటీసీ సీతమ్మ, ఎంపీపీ లక్ష్మి, ఎంపీడీవో ఈదయ్య, ఎంపీవో ముత్యాలరావు, తహసిల్దార్ చంద్రశేఖర్, మెడికల్ ఆఫీసర్‌లు పుల్లారెడ్డి, సుభాష్, శిరీష, ఇతర శాఖల మండల అధికారులు, సూపర్‌వైజర్ ధనలక్ష్మి, ఎల్‌డీసీ లక్ష్మీదేవి పాల్గొన్నారు.